జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 3 ఏప్రిల్ 2026 పేజీలు : 8



## గ్రామాభివృద్ధికి తమవంతు కృషి చేస్తాం



### జిల్లా ప్రభుత్వ సంక్షేమ, అభి వృద్ధి పథకాలు

# పకడ్బందీగా అమలు

**గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరి ష్కరించడమే గ్రామసభ ముఖ్య ఉద్దేశం**

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**





**ఉట్నూర్, ఎప్రిల్ 2 (ప్రజా జ్యోతి)**

జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ, అ భివృద్ధి పథకాలు పకడ్బందీగా అమలు చేయడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం ప్ర జాపాలన – ప్రగతి నివేదిక లో భాగంగా ఉట్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో ని ర్వహించిన గ్రామసభ కు ఖా నాపూర్ శాసన సభ్యులు వె డ్మబొజ్జు తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హజార య్యారు. ముందుగా కార్య క్ర మాన్ని తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించి ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని ఎంపిడిఓ రామ్ ప్రసాద్, గ్రామ పంచాయతీ నివేదికను పంచాయతీ కార్య దర్శి శంకర్ గ్రామ సభలో చది వివినిపించాగా, పలువురు సంక్షేమ పథకాలు పొందిన లబ్దిదారులు వారి అభిప్రా యాలను వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామసభను ఉద్దే శించి జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ, ప్రభుత్వ సంక్షేమ పథ కాలు, అభివృద్ధి కార్యక్రమా లను

## వార్డు సభల ద్వారా స్థానిక సమస్యల పరిష్కారం



వార్డు సభల నిర్వహణ ద్వారా వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్మల్ పట్టణంలోని బుధవార్ పేట్, మోచి గల్లి లో ఏర్పాటుచేసిన వార్డు సభలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ వార్డు సభ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో పథకాలు అమలు పరుస్తుందని, ప్రజలంతా ఆపథకాలను వినియోగించుకోవాలని అన్నారు.

## మోదీ ఆలోచనలకు ప్రతిరూపం...

మంచిర్యాలలో పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం అభివృద్ధి దిశగా దూసుకెళ్తోంది




## హనుమాన్ జయంతి సందర్భంగా మంచిర్యాలలో భక్తి పరవశం

**దేవాలయాల్లో విశేష పూజలు -- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**



శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా మంచిర్యాల పట్టణం మొత్తం భక్తి మయంగా మారింది. గురువారం చైత్ర పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయాల్లోనే కాకుండా ఇతర దేవాలయాల్లో కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విశేష పూజలు నిర్వహించారు.

# జిల్లా ప్రభుత్వ సంక్షేమ, అభి వృద్ధి పథకాలు పకడ్బందీగా అమలు

జిల్లాలో పకడ్బందీగా అమలు చేయడం జరుగు తుందని తెలిపారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీ లు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచ డం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. ఉట్నూరు గ్రామ పంచాయతీ లో మొదటి విడతగా సుమా రు 66 ఇళ్లకు గాను 90 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యాయని తె లిపారు. జిల్లా వ్యాప్తంగా 16, 000 ఇళ్లకు గాను సుమారు 220 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, అర్హులైన ప్ర తి ఒక్కరికీ ఐదేళ్లలో ఇళ్లు అందుతాయన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో కొత్తగా రెసి డెన్షియల్ స్కూల్ మంజూరైం దని, అలాగే ఉట్నూరు ఐటిఐ లో టాటా సంస్థ సహకారంతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభమైందని తెలిపారు. దీ ని ద్వారా 200 మంది యువ తకు రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆ ఫ్ థింగ్స్ వంటి ఆధునిక అం శాల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అ వకాశాలు కల్పిస్తామన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లే ని రుణాలు, స్కూల్ యూని ఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రై వింగ్ శిక్షణ వంటి కార్యక్రమా ల ద్వారా ఆర్థికంగా బలోపే తం చేయడం జరుగుతుంద న్నారు. గ్రామాలలో ఉన్న తా గునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని ప్రజల కు భరోసా ఇచ్చారు. ఖానా పూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు మాట్లా డుతూ, గ్రామాల్లోని సమస్య లను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా ఇంద్రమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా గె జిటెడ్ అధికారుల సమక్షంలో నిర్వహిస్తున్నామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందేలా నాలుగు విడతల్లో ఈ పథకా న్ని అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. గ్రామంలో సిసి రో డ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీ టి



కోసం కొత్త బోరుబావుల మంజూరు వంటి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిం చాలన్నారు. అలాగే, వేసవి దృష్ట్యా విద్యుత్ వినియోగం పై ప్రజలు జాగ్రత్తగా ఉండాల ని, అధికారులు ఫోన్లకు అం దుబాటులో ఉండి సమస్య లను పరిష్కరించాలని ఆదే శిస్తూ, అధికారుల సమన్వ యంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చే స్తానని హామీ ఇచ్చారు. ఐటి డిఏ పిఓ యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, 2047 విజన్ తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నా రు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కా వాలని ఆయన పిలుపు ని చ్చారు.అనంతరం ఉట్నూర్ రైతువేదిక సమీపంలోని వె దురు తయారీదారుల ఇళ్లను సందర్శించి, వారి జీవనోపాధి గురించి అడిగి తెలుసు కు న్నారు. మురికి కాలువ సమస్య తెలియజేయగా పరిష్క రించేందుకు చర్యలు చేపడ తామని కలెక్టర్ హామీ ఇచ్చా రు.ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి మ నోహర్, ఎంపీడీవో రామ్ ప్ర సాద్, రైతులు, మహిళా సం ఘాలు, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు.

## డిగ్రీ కాలేజీల అడ్డగోలు దందా

హైదరాబాద్

హైదరాబాద్‌లో కొత్త డిగ్రీ కాలేజీల ఏర్పాటు అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కనీస నిబంధనలు పాటించకుండా, ఏ ఒక్క యూనివర్సిటీ అనుబంధ గుర్తింపు లేకుండానే నగరంలో 11 బ్రాంచ్‌లు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో ఏదైనా కొత్త కాలేజీని ఏర్పాటు చేయాలంటే గుర్తింపు పొందిన వర్సిటీ అనుబంధ గుర్తింపు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అనుమతి తప్పనిసరిగా ఉండాలి. కానీ ముందస్తు అనుమతులు, కనీసం వర్సిటీల అనుబంధ గుర్తింపు(అఫిలియేషన్) లేకుండానే కొన్ని విద్యాసంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించడం ఏంటనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొత్త డిగ్రీ కాలేజీలకు సంబంధించి ఒక ప్రముఖ కాలేజీ పేరుతో హైదరాబాద్‌లోని మణికొండ, కూకట్ పల్లి, సనత్ నగర్, సంతోష్ నగర్, మియాపూర్, నారాయణగూడ, సికింద్రాబాద్, దిల్‌సుఖ్ నగర్, బోయిన్ పల్లి, హబ్సిగూడ, లింగంపల్లిలలో బ్రాంచీలను ఏర్పాటుచేయబోతున్నట్టు తెలిసింది. కాగా, ఈ కాలేజీలు కొత్తగా ఏర్పాటు అవుతున్నవి కావని, కన్వర్షన్ కింద అడ్మిషన్లు చేపడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. కన్వర్షన్ చేసుకున్నా ప్రభుత్వం నుండి కన్వర్షన్ అనుమతి తీసుకున్నట్లు అధికారిక ప్రకటన లేకుండా ఎలా అడ్మిషన్ల ప్రక్రియ, ప్రచార కార్యక్రమాలు చేపడతారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.నగరంలో కొత్తగా ఏర్పాటవుతున్న ఈ కాలేజీలు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక ప్రజాప్రతినిధికి చెందినవిగా తెలుస్తోంది. హైదరాబాద్‌లోని కొన్ని ప్రైవేటు డిగ్రీల కాలేజీలను తీసుకుని తమ కాలేజీ పేరుతో నడిపించుకునేందుకు రంగం సిద్ధం చేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే హోర్డింగులు, ప్రకటనలతో భారీ ఎత్తున అడ్మిషన్ల ప్రచారం చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఒక కాలేజీకి యూనివర్సిటీ అనుబంధ గుర్తింపు తప్పనిసరి అవసరం. కానీ అఫిలియేషన్ ప్రక్రియను పక్కనపెట్టి ముందస్తుగానే అడ్మిషన్లు చేపట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు అడ్మిషన్లు సైతం తీసుకుంటున్నట్లు సమాచారం. కాగా, ఈ కాలేజీ దోస్త్ పరిధిలో లేకుండా అడ్మిషన్లు చేపడుతున్నట్లు అధికారిక వర్గాల సమాచారం.నిబంధనలను పక్కన పెట్టి, ధనార్జనే ధ్యేయంగా, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులతో కాకుండా ఇష్టారీతిన ఫీజులు పెంచుకుంటూ అడ్మిషన్లు చేపట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా రాష్ట్రంలో ఏదైనా కొత్త డిగ్రీ కాలేజీ ప్రారంభించాలంటే ఉన్నత విద్యా మండలి అనుమతితో పాటు, స్థానిక యూనివర్సిటీ ఉస్మానియా లేదా జేఎన్టీయూ వంటి వాటి నుంచి అఫిలియేషన్ తప్పనిసరి. కానీ, ఈ కొత్త కాలేజీలకు ఇప్పటివరకు ఏ ఒక్క యూనివర్సిటీ నుంచి కూడా గుర్తింపు లేదని తెలుస్తోంది.అఫిలియేషన్ లేకుండానే కాలేజీలు లాంచ్ చేయబోతున్నారన్న సమాచారంతో ఇప్పటికే ఆయా కాలేజీలపై సీఎంవోకు, ఉన్నత విద్యామండలికి ఫిర్యాదులు అందినట్లు సమాచారం. యూనివర్సిటీ అఫలియేషన్లు లేకుండానే కాలేజీలో అడ్మిషన్లను జోరుగా నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై సీఎంఓ, ఉన్నతవిద్యామండలిలో చర్చ జరుగుతున్నట్లు సమాచారం. అనుమతి లేకుండా అడ్మిషన్లు చేపడితే విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, కాలేజీ యాజమాన్యాల తీరులో మార్పు రావడం లేదని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## నేడు ఆదిలాబాద్, నిర్మల్ జి ల్లాల్లో మంత్రి జూపల్లి పర్యటన

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు నేడు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 2:15 గం టలకు ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్రి గ్రామానికి చేరుకుని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. సాయంత్రం 4:00 గంటలకు నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయానికి చేరుకుని, సీఎం పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్ల ను సమీక్షిస్తారు.

## రోజుకు 15 కోట్ల పౌల్ట్రీ వ్యాపారం నష్టం

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో చికెన్ ప్రియులకు పెద్ద షాక్ తగిలింది. నగరంవ్యాప్తంగా వందలాది చికెన్ షాపులు స్వచ్ఛందంగా మూతపడటంతో మాంసం విక్రయాలు పూర్తిగా నిలిచిపోయాయి. సాధారణ రోజుల్లోనూ కిటకిటలాడే చికెన్ సెంటర్లు వెలవెలబోవడానికి ప్రధాన కారణం రిటైల్ వ్యాపారులకు, హోల్‌సేల్ సరఫరాదారులకు మధ్య తలెత్తిన మార్జిన్ వివాదం . తమకు వస్తున్న లాభం నామమాత్రంగా ఉందని, పెరిగిన ఖర్చులకు అనుగుణంగా మార్జిన్ పెంచకపోతే వ్యాపారం చేయలేమని రిటైలర్లు సమ్మెకు దిగారు.ఈ వివాదానికి ప్రధాన కేంద్రం చికెన్ విక్రయాలపై వచ్చే కమిషన్. ప్రస్తుతం బాయిలర్ కంపెనీలు రిటైల్ షాపుల యజమానులకు కిలోకు కేవలం రూ. 5 నుండి రూ. 7 వరకు మాత్రమే మార్జిన్ ఇస్తున్నాయి. అయితే, గత కొన్నేళ్లుగా షాపుల అద్దెలు, కరెంట్ బిల్లులు, పనివారి జీతాలు, మున్సిపల్ పన్నులు భారీగా పెరిగాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం కిలోకు రూ. 15 నుండి రూ. 20 మార్జిన్ ఇస్తేనే తాము బతకగలమని, లేదంటే నష్టాల్లో కూరుకుపోతామని వారు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని గ్రేటర్ చికెన్ మర్చంట్స్ అసోసియేషన్ ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. బాయిలర్ చికెన్ కంపెనీలు సిండికేట్‌గా ఏర్పడి ధరలను నియంత్రిస్తున్నాయని, తక్కువ మార్జిన్‌తో చిన్న వ్యాపారుల పొట్ట కొడుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. చికెన్ ధరలు పెరిగినప్పుడల్లా వినియోగదారుల నుంచి విమర్శలు ఎదుర్కొనేది తామేనని, కానీ అసలైన లాభం మాత్రం పెద్ద కంపెనీలకే వెళ్తోందని రిటైలర్లు వాదిస్తున్నారు. ఈ మార్జిన్ పెంచే వరకు షాపులు తెరిచే ప్రసక్తే లేదని వారు భీష్మించుకుని కూర్చున్నారు. సమ్మె కారణంగా ఒక్క హైదరాబాద్‌లోనే రోజుకు సుమారు రూ. 10 కోట్ల నుండి రూ. 15 కోట్ల వరకు వ్యాపారం దెబ్బతింటుందని అంచనా. కేవలం మాంసం విక్రయాలే కాకుండా, చికెన్‌పై ఆధారపడిన హోటళ్లు, రెస్టారెంట్లు ,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై కూడా ఈ ప్రభావం తీవ్రంగా పడింది. హోటల్ యజమానులు అధిక ధర చెల్లించి బయటి జిల్లాల నుండి చికెన్ తెప్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిఈ సమ్మె ఎంతకాలం కొనసాగుతుందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. కంపెనీ ప్రతినిధులు , రిటైలర్ల మధ్య చర్చలు జరుగుతున్నప్పటికీ, మార్జిన్ పెంపు విషయంలో ఇంకా ఒక స్పష్టత రాలేదు. ప్రభుత్వం జోక్యం చేసుకుని ఈ వివాదాన్ని పరిష్కరించాలని అటు వ్యాపారులు, ఇటు వినియోగదారులు కోరుతున్నారు. ఒకవేళ చర్చలు విఫలమైతే, ఈ సమ్మె మరింత కాలం కొనసాగే అవకాశం ఉంది.

# కొత్త పెన్షన్లు, గృహ జ్యోతి కరెంట్ బిల్ మాఫీకయి దరఖాస్తులు



ఖానాపూర్ మండలంలో సురైన గ్రామసభలు

**ఖానాపూర్ ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక గ్రామసభలు ఖానాపూర్ మండలం గురువారం నుండి సురయ్యాయి మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, మండల అభివృద్ధి కార్య ప్రభాకర్ రావు తో కలిసి మండలంలోని సింగపూర్, రాజుర గ్రామాల్లో ఈ గ్రామసభలు నిర్వహించారు. అయితే పాల్గొన్న ప్రజలు ప్రధానంగా పెన్షన్లు,



గృహజ్యోతి కరెంట్ బిల్ మాఫీ ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తులు పెద్ద మొత్తంలో ఎంపీ ఓ సి హెచ్ రత్నాకర్ రావు సింగపూర్ గ్రామ సభలో మాట్లాడుతూ గతంలో జరిగిన గ్రామసభలో లబ్దిదారులు దరఖాస్తు చేసుకోకపోవడంతో వారికి ఈ సంక్షేమ పథకం అందలేదని ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లతా శంకర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వివో, సభ్యులు గ్రామ అభివృద్ధి కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**శోభాయాత్రలో పాల్గొన్న – ఎమ్మెల్యే**

**నెరడిగొండ ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన శోభాయాత్రలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆదేపు రవి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.పూజా కార్యక్రమాల అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్



జాదవ్ పాల్గొన్నారు. సామాన్య ప్రజలతో కలిసి కూర్చుని ఆయన భోజనం చేయడం అందరినీ ఆకట్టుకుంది.

**సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం:** హనుమాన్ జయంతి వేడుకలను, అన్నదాన కార్యక్రమాన్ని తమ భుజాల మీద వేసుకొని విజయవంతం చేసిన సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆదేపు రవి మరియు వార్డు సభ్యులను గ్రామ ప్రజలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.



గ్రామంలో భక్తిభావం వెల్లివిరిసేలా ఉత్సవాలను నిర్వహించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జెడ్పీటీసీ గడ్డం భీమ్ రెడ్డి, నాయకులు ప్రతాప్ సింగ్, డాక్టర్ జహీర్, షామా లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు వి.సాయికిరణ్, ఎన్ రవి, జి సంతోష్, ఆరేపల్లి రమణయ్య, బ్రహ్మం సంభు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.జన్నారం,ఏప్రిల్2(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రం తో పాటు మండలంలోని పలు గ్రామాలలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు.హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని పైడిపెల్లి హనుమాన్ దేవాలయంలో జక్కు భాగ్యలక్ష్మి సత్తయ్య దంపతులు,కుటుంబ సభ్యులు జక్కు రజిత రమేష్, పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్,జక్కు అనురాధ శ్రీనివాస్ లు వేద పండితులు గుండి సత్తయ్య శర్మ,గుండి గణేష్ శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహించారు. ఉదయం నుండే స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హోమం నిర్వహించారు. పైడిపెల్లి హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ పురోహితులు సత్తయ్య శర్మ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఆ దేవుడి దయ వల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించిన జక్కు భాగ్యలక్ష్మి సత్తయ్య దంపతులను, వారి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు దుర్గం లక్ష్మీ నారాయణ, మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మాజీ జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, గుర్రం మోహన్ రెడ్డి,హన్మంతరావు,ఇందయ్య,తదితరులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధి కి తమవంతు కృషి చేస్తాం.



**జన్నారం,ఏప్రిల్2 (ప్రజాజ్యోతి)** జన్నారం మండలం బాదంపెల్లి వాస్తవ్యులు వాలా విజయ జగన్నాథ రావుల జ్ఞాపకార్థం ప్రతిమ ఫౌండేషన్ కరీంనగర్ సౌజన్యంతో బోయినపల్లి ఉషారాణి, బోయినపల్లి హరిణి,వాల అశోక్ రావులు బాదంపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి పనులను చేయడానికి పూనుకున్నారు. దానిలో భాగంగా బాదంపల్లి ఉన్నత పాఠశాల లో గురువారం రూపాయలు లక్షా యాభై వేల విలువ చేసే బోర్వెల్‌ను వాలా అశోక్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వాలా అశోక్ రావు మాట్లాడుతూ తాము ,తమ కుటుంబ సభ్యులం గ్రామాభివృద్ధి కి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని,గ్రామంలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామల్ల విజయలక్ష్మి లక్ష్మీరాజం, వీడీసీ చైర్మన్ అండ్ వైస్ చైర్మన్ కాసెట్టి లక్ష్మణ్, బెడద సత్తయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి ప్రభాకర్,సీనియర్ ఉపాధ్యాయులు విద్యాసాగర్ పంచాయతీ సెక్రటరీ సంతోష్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 2 ,( ప్రజాజ్యోతి )** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ, పీడిత వర్గాల కొరకు పోరాటాలు చేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఇటువంటి మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని



అన్నారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకల్యాణి, బిసి, మైనారిటీల సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, డీఈవో భోజన్న, పలువురు కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభల ద్వారా స్థానిక సమస్యల పరిష్కారం





జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 2 ,( ప్రజాజ్యోతి )** వార్డు సభల నిర్వహణ ద్వారా వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్మల్ పట్టణంలోని బుధవార్ పేట్, మోచి గల్లి లో ఏర్పాటుచేసిన వార్డు సభలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ వార్డు సభ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో పథకాలు అమలు పరుస్తుందని, ప్రజలంతా ఆపథకాలను వినియోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా నిర్ణిత వ్యవధిలోపు వార్డు సభలు ఏర్పాటు నిర్వహించి, స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలాన్ని అర్హులైన వారందరూ పొందాలని చెప్పారు. గ్రామ సభలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని అధికారులు ప్రజలకు చదివి వినిపించారు. స్థానిక ప్రజలు వివిధ పథకాల రూపంలో పొందిన లబ్ధి వివరాలు చదివి వినిపించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం, ఇటీవలి జిల్లాకు రెండు స్కోచ్ అవార్డులు లభించడానికి గాను విశిష్ట కృషి చేసిన కలెక్టర్ ను మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు శాలువాలతో సన్మానించి ,అభినందనలు తెలియజేశారు. ఈ వార్డు సభలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అప్పాల కావ్య, గణేష్ చక్రవర్తి మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, స్థానిక ప్రజలు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

-ఆదే గజేందర్

-19 మంది లబ్ధిదారులకు రూ. 10.05 లక్షల విలువైన చెక్కుల పంపిణీ



**నేరడిగొండ, ఏప్రిల్ 02 ( ప్రజా జ్యోతి )**బోథ్ నియోజకవర్గంలోని పేద ప్రజలకు అత్యవసర సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) కొండంత అండగా నిలుస్తుందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆదే గజేందర్ పేర్కొన్నారు. గురువారం నేరడిగొండ మండల కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు, ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 10 లక్షల 5 వేల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆదే గజేందర్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి, వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న వారికి ఈ నిధి ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి పేదవాడికి చేరాలని, ప్రజలు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. అవసరమైన సహాయం కోసం ప్రజలు ఎప్పుడైనా తనను నేరుగా సంప్రదించవచ్చని, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా ఆదే గజేందర్ కి మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం

-కుప్టి కుమారి గ్రామాల్లో పండగ వాతావరణం



**నేరడిగొండ, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి )** నేరడిగొండ మండలం కుప్టి కుమారి,తర్నం గ్రామాలకు నూతన విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పై గ్రామస్తులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. గురువారం గ్రామంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.గత కొన్నేళు్లగా కుప్టి కుమారి గ్రామంలో లో-వోల్టేజ్ సమస్య కారణంగా రైతులు పంటలు పండించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి 33/11 కే వి విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంజూరు చేయించారు. దీంతో దశాబ్దాల నాటి విద్యుత్ కష్టాలు తీరనున్నాయని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ ఆడేపు రవి, తర్నం సర్పంచ్ అల్లూరి నీరజా శివారెడ్డి, మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి, రెడ్ల కమలాకర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, బొడ్డు అరుణ్ గౌడ్, షామా లక్ష్మారెడ్డి,జి. సంతోష్,ఏలేటి రాకేష్ రెడ్డి,వి.ఎన్ రాజేశ్వర్, పి. శ్రీనివాస్ ఆత్రం లక్ష్మణ్, సి నిలేష్, శ్రీధర్ మరియు గ్రామస్తులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుండెపోటు తో గాంధీనగర్ వాసి మృతి



**జన్నారం,ఏప్రిల్2 (ప్రజాజ్యోతి)** జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ కు చెందిన సంకపాక దేవయ్య(33) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు.గురువారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి తాత అంత్యక్రియల కోసం ఆదిలాబాద్ వెళు్తండగా, ఉడుంపూర్ వరకు వెళ్లేసరికి గుండెలో కొద్దిగా నొప్పి రావడంతో అక్కడే దిగి తిరిగి జన్నారం వచ్చి చికిత్స అంబులెన్స్ లో కరీంనగర్ తీసుకెళ్తున్న సమయంలో పరిస్థితి విషమించి మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయారు.మృతుడు దేవన్న కు భార్య వసంత ఉన్నారు. దేవన్న మండల కేంద్రంలోని ఒక మెడికల్ షాప్ లో పనిచేస్తాడు.అందరితో కలివిడిగా ఉండే దేవన్న గుండెపోటు తో మృతి చెందడంతో గాంధీనగర్ లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా హనుమాన్ జయంతి.



**బెజ్జూర్ ఎప్రిల్ 02(ప్రజా జ్యోతి):** మండలంలో బెజ్జూరు, చిన్న సిద్దాపూర్ ,కృష్ణ పల్లి ఎలుక పల్లి పి తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా ఆలయాల్లో ఉదయం నుండే మూలవిరాట్ హనుమాన్ కుప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు హన్మాన్ ఆలయలలో హనుమాన్ జెండాను ఎగరవేశారు.అనంతరం అన్నప్రాసదం.మజ్జిగ. భక్తుల కు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు

## ప్రజా పాలన వార్డు సభ ప్రారంభం



**మందమర్రి టౌన్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా, మందమర్రి పట్టణ 8వ వార్డు లో గురువారం వార్డు సభను ఘనంగా ప్రారంభించారు. ప్రజలకు పారదర్శక పాలన అందించాలనే సంకల్పంతో, ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతాయని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేర్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ వార్డు సభ ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగుతూ, అభివృద్ధి దిశగా మరొక ముందడుగు పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు సంగి సంతోష్, మహంత్ అర్జున్ కుమార్, ముద్దారపు శేఖర్, సుద్దాల జనార్ధన్ అధికారిణి దాసర శంకర్ , శ్రీలత ఈ. రాజేశ్వరి (సీనియర్ అసిస్టెంట్), 8వ వార్డు ఆఫీసర్ రత్న శ్రీ, వార్డు ఆర్పీలు సరోజ, దేవిక తదితరులు మరియు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ఉద్దేశ్యం

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 2 ,( ప్రజా జ్యోతి ).**గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం నిర్మల్ గ్రామీణ మండలం వెంగ్వాపేట్ గ్రామ పంచాయతీ భవన ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఉన్నతికి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు తదితర ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ఎందరో మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. దాదాపు జిల్లాలో 60 వేల రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామ సభల ద్వారా గ్రామాల్లో



గల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని కలెక్టర్ వివరించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి, గ్రామాలలో నెలకొన్న సమస్యలను చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా చేపట్టిన పనులన్నీ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామాలు పట్టణాలు అన్ని పరిశుభ్రంగా మార్చామని వివరించారు. అతి త్వరలోనే వైద్య కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.



అధికారులంతా జవాబుదారీతనంతో పని చేస్తూ, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా వ్యవహరించాలని తెలిపారు.గ్రామ సభలో భాగంగా, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన గ్రామస్తుల వివరాలు చదివి వినిపించారు. ప్రజల కొరకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను గురించి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు అన్ని పథకాలను సద్వినియోగపరుచుకోవాలని చెప్పారు.ఈ గ్రామసభలో డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వనిత, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా మంచిర్యాలలో భక్తి పరవశం





**దేవాలయాల్లో విశేష పూజలు -- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**

**మంచిర్యాల, 2,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా మంచిర్యాల పట్టణం మొత్తం భక్తి మయంగా మారింది. గురువారం చైత్ర పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయాల్లోనే కాకుండా ఇతర దేవాలయాల్లో కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విశేష పూజలు నిర్వహించారు.పట్టణంలోని గర్మిళ్ల ప్రాంతంలో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం నుంచే భక్తులు భారీగా చేరుకుని స్వామివారికి మొక్కులు మొక్కుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారి కాంస్య విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పూలు, తమలపాకులతో అలంకరించారు. ఆలయ ప్రధాన పూజారి వి.వెంకటశర్మ ఆధ్వర్యంలో కీర్తనలు, భజనలు నిర్వహించగా మండల దీక్షలు చేపట్టిన భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.భక్తులు కొబ్బరికాయలు, తమలపాకులు, కుంకుమ, స్వీట్లు సమర్పిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.అదేవిధంగా పట్టణం నడిబొడ్డున ఉన్న శ్రీ విశ్వనాథస్వామి దేవస్థానంలో దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పూజారి బాలకృష్ణ శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమై, 7 గంటలకు పంచామృత అభిషేకం, చందన లేపనం, నాగవల్లి (తమలపాకులు)తో అర్చనలు నిర్వహించారు. అనంతరం హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదం, అన్నదానం నిర్వహించారు.పూజల సందర్భంగా పూజారి బాలకృష్ణ శర్మ మాట్లాడుతూ, ఆంజనేయ స్వామి భక్తి, బలం, ధైర్యానికి ప్రతీక అని, ఆయనను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని తెలిపారు. గ్రహదోషాలు, వ్యాధులు తొలగిపోతాయని, స్వామివారి చందన బొట్టు ధరించడం ద్వారా శాంతి, సుఖాలు లభిస్తాయని భక్తులకు వివరించారు.పాత మంచిర్యాల, గర్మిళ్ల, ఇతర ప్రాంతాల్లోని హనుమాన్ దేవాలయాల్లో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పట్టణమంతా హనుమాన్ జయంతి వేడుకలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలకు తరలి వచ్చి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## శ్రీరాంపూర్ సీఈఆర్ క్లబ్‌లో ఈనెల 19న మహా ఆత్మీయ సమ్మేళనం

**వాల్ పోస్టర్ బ్రోచర్‌ను విడుదల చేసిన సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి**



**మంచిర్యాల, 2,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం సీఈఆర్ క్లబ్‌లో ఈనెల 19న (ఆదివారం) ఉద్యోగులు, క్రీడాకారులు, కళాకారులు, అధికారులు (ప్రస్తుత మరియు మాజీ) మహా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా హైదరాబాదులోని సింగరేణి భవన్‌లో గురువారం జీఎం (కోఆర్డినేషన్) టీ. శ్రీనివాస్, ఆత్మీయ సమ్మేళనం కోఆర్డినేటర్ గూడూరి యాదిరెడ్డి, రిటైర్డ్ డీవైజీఎం (పర్సనల్) టి.పి.ఏ. ప్రేమ్ కుమార్, సీనియర్ క్రీడాకారుడు గోవర్ధన్ రెడ్డి, పి. సంపత్ కుమార్ చారి తదితరులు కలిసి సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతితో వాల్ పోస్టర్ బ్రోచర్‌ను విడుదల చేశారు.ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని సీఎండీని వారు ఆహ్వానించారు. క్రీడాకారులు, రిటైర్డ్ క్రీడాకారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కోఆర్డినేటర్లు ఈ మహా సమ్మేళనంలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ జీ. యాదిరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 19న ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు తెలిపారు.సింగరేణి సంస్థలో మొట్టమొదటి సారిగా ఉద్యోగులు, క్రీడాకారులు, అధికారులు కలిసి మహా సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు శ్యాంసుందర్, నల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహణ



**మంచిర్యాల,2, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం వర్ధంతి సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐఏఎస్ పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) పి. చంద్రయ్య ఐఏఎస్, బీసీ సంక్షేమ శాఖ అధికారి భాగ్యవతి, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ వర్ధంతి సభలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, కార్యవర్గ సభ్యుడు మోసిన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామాల్లో గ్రామసభలు






**జన్నారం,ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి)**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా జన్నారం మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభ లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 27 నెలల్లో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ప్రవేశపెట్టనున్న కొత్త పథకాలు వివరాలను తెలియజేశారు. గ్రామస్తులు తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారులకు తెలియజేయగా వారు రిజిస్టర్ లో నమోదు చేసుకుని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. మండల కేంద్రంలోని పొనకల్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ జక్కు సుప్ప భూమేష్, కార్యదర్శి రాహుల్ గుప్తాల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తోందని అన్నారు. ఈ గ్రామ సభల ద్వారా తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కా రిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పాల జలపతి,ఫైర్ అధికారి శ్రీనివాస్,వార్డ్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు,పథకాల లబ్ధిదారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోదీ ఆలోచనలకు ప్రతిరూపం... మంచిర్యాలలో పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం అభివృద్ధి దిశగా దూసుకెళ్తోంది

**మంచిర్యాల, 2,ఏప్రిల్ ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలంలోని గుడిపేట గ్రామంలో విస్తారమైన 9.02 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన పీఎం శ్రీ కేంద్రియ విద్యాలయం మంచిర్యాల విద్యాలయం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యా విధానానికి ప్రతిరూపంగా నిలుస్తోంది. 2016 సెప్టెంబర్లో స్థాపించబడిన ఈ పాఠశాల, క్రమంగా విద్యా ప్రమాణాలను పెంచుకుంటూ జిల్లాలో ప్రముఖ విద్యాసంస్థగా గుర్తింపు పొందింది.ప్రారంభం నుంచి 2025 వరకు ఈ విద్యాలయంలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మాత్రమే అడ్మిషన్లు ఉండగా, 2026--27 విద్యాసంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ స్థాయిలో కూడా ప్రవేశాలకు అనుమతులు లభించడం విశేషం. దీంతో విద్యార్థులకు అదే క్యాంపస్‌లో ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం కలిగింది.ఈ విద్యాలయంలో ప్రతి తరగతిలో సుమారు 40 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేస్తుండడం ద్వారా నాణ్యమైన విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. సెంట్రల్ సిలబస్ (సీబీఎస్ఈ) ఆధారంగా పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతుండటంతో, తమ పిల్లల భవిష్యత్తు మెరుగ్గా ఉండాలని ఆశించే తల్లిదండ్రులు ఇక్కడ సీటు కోసం పోటీ పడుతున్నారు.అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా 1వ తరగతి ప్రవేశాలు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడుతున్నాయి. ఈ ఏడాది నమోదు ప్రక్రియ మార్చి 20, 2026న ప్రారంభమై ఏప్రిల్ 2తో ముగిసింది. 2వ తరగతి నుంచి 5వ తరగతి వరకు అడ్మిషన్లు ఆఫ్‌లైన్ విధానంలో ఇదే తేదీల్లో కొనసాగుతుండగా, 6వ తరగతి మరియు అంతకంటే పై తరగతుల కోసం ఏప్రిల్ 2 నుంచి 8, 2026 వరకు రిజిస్ట్రేషన్ చేపడుతున్నారు.రోడ్ నెం.1, ఎంజేపీటీబీఆర్ స్కూల్ పక్కన, గుడిపేట గ్రామం, హాజీపూర్ మండలం, మంచిర్యాల జిల్లా -- 504207, తెలంగాణలో ఉన్న ఈ విద్యాలయం ఆధునిక సదుపాయాలతో విద్యార్థులకు సమగ్ర విద్యను అందిస్తోంది. స్మార్ట్ క్లాస్‌రూమ్స్, డిజిటల్ లెర్నింగ్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు వంటి అంశాలు ఇక్కడి ప్రత్యేకతగా నిలుస్తున్నాయి.పీఎం శ్రీ పథకం ద్వారా అభివృద్ధి చెందుతున్న కేంద్రీయ విద్యాలయాలు, ప్రధాని మోదీ ఆలోచనలకు అనుగుణంగా విద్యార్థుల్లో సమగ్ర వికాసాన్ని లక్ష్యంగా




పెట్టుకున్నాయి. "విద్యతో పాటు విలువలు, నైపుణ్యాలు, దేశభక్తి" అనే లక్ష్యంతో ఈ పాఠశాలలు ముందుకు సాగుతున్నాయి.

**విజన్:**

ప్రపంచ స్థాయి విద్యను అందిస్తూ, సృజనాత్మకత, ఆవిష్కరణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించే విద్యార్థులను తీర్చిదిద్దడం.

**మిషన్:**

నూతన విద్యా విధానం ప్రకారం విద్యార్థుల్లో జ్ఞానం, నైపుణ్యం, నైతిక విలువలు, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందిస్తూ సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులను తయారు చేయడం.

**ప్రవేశ ప్రక్రియ -- ముఖ్యాంశాలు**

ఈ విద్యాలయంలో ప్రవేశాల కోసం తల్లిదండ్రులు కేంద్రీయ విద్యాలయ సంస్థ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. సీట్లు పరిమితంగా ఉన్న సందర్భాల్లో ప్రాధాన్యత క్రమం ప్రకారం లాటరీ విధానం ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారు.

ప్రతి సెక్షన్‌లో సుమారు 10 సీట్లను పరిసర ప్రాంతాల బలహీన వర్గాల పిల్లలకు కేటాయిస్తూ, మొత్తం 20 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) వర్గాలకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయి. సాధారణంగా ఈ ప్రవేశ ప్రక్రియ ప్రతి సంవత్సరం మార్చి చివరి వారంలో లేదా ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభమవుతుంది. మొత్తానికి, మంచిర్యాల పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం విద్యా రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, జిల్లా విద్యార్థులకు స్వర్ణావకాశంగా మారుతోంది.

## నాలుగవ డివిజన్ అభివృద్ధిపై కమిషనర్‌కు వినతి



**మంచిర్యాల, 2,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగవ డివిజన్ అభివృద్ధి, ప్రజా సమస్యలపై కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ నగరపాలక సంస్థ కమిషనర్ జి. అన్వేష్‌కు వివరించారు.ప్రగతి పాలనలో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యక్రమంలో మాట్లాడుతూ, డివిజన్‌లో ఇంటి పట్టాల సమస్యలు, ఇళ్ల పేర్ల మార్పిడి ఆన్లైన్‌లో చేపట్టాలని కోరారు. అలాగే కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేయడం, అంగన్‌వాడీ సెంటర్, హెల్త్ సెంటర్, మహిళా శక్తి భవనం, క్రీడా భవనం నిర్మించాలని సూచించారు.అదేవిధంగా యువత కోసం గ్రంథాలయం ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. గృహజ్యోతి గ్యాస్ సబ్సిడీ, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రజల సమక్షంలో కమిషనర్‌ను అభ్యర్థించారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు అమలు అయ్యేలా చూడాలని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ కోరారు

## చీడపురుగు తో కాంగ్రెస్‌కు నష్టం

**కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రవి గౌడ్**

**యువత ముందుకు రావాలి అహంకార నేతల్ని తిప్పికొట్టాలి**



**జైపూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేసిన కార్యకర్తలను అణగదొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని పార్టీ సీనియర్ నాయకుడు వేముల రవి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపే తానికి యువతను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడ్డారని ముఖ్యంగా ఎలక్షన్ల సమయంలో పార్టీని బలోపేతం చేయడంలో తాను కీలక పాత్ర పోషించి యువకులను పెద్ద ఎత్తున పార్టీలో చేర్పించిన విషయాన్ని గుర్తు చేశారు.అయితే ప్రస్తుతం మండలం లో ఒక వ్యక్తి చీడపురుగు లా వ్యవహరిస్తూ పార్టీకి నష్టం కలిగిస్తున్నాడని ఆరోపించారు.ఆ వ్యక్తి అహంకార ధోరణితో అన్నీ నాకే కావాలి యువకులు నా కిందే ఉండాలి అన్నట్లుగా ప్రవర్తిస్తూ ఇతర నాయకులు కార్యకర్తలపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు.ఈ విధమైన వైఖరి వల్ల పార్టీలో విభేదాలు పెరిగి కార్యకర్తల ఉత్సాహం తగ్గిపోతుందని రవి ఆందోళన వ్యక్తం చేశారు.అక్రమ సంపాదనల కోసం పార్టీని వాడుకుంటూ వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వ్యక్తుల కింద యువత పనిచేయాల్సిన అవసరం లేదని అభిమానంతో ముందుకు వచ్చి పార్టీ బలోపేతా నికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ ఉన్నత స్థానాలకు చేరుకోవా లంటే ఐకమత్యం అత్యవసరమని పేర్కొన్న రవి, నిజాయితీగా పనిచేసే నాయకులకు అవకాశాలు కల్పించాలని కోరారు.పార్టీకి నష్టం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 2,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారంఒక ప్రకటనలో తెలిపారు.విదేశాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలపై జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని మండల, జిల్లా స్థాయిలో అవగాహన శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఉపాధి అవకాశాల సమాచారాన్ని వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ప్రదర్శించాలని సూచించారు.జిల్లా పౌర సంబంధాల శాఖ ద్వారా దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని, విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు అర్హులైన విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు సమాచారం అందించాలన్నారు.పలు దేశాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను అర్హత గల మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జర్మనీ దేశంలో నర్సింగ్, ఎలక్ట్రికల్/పవర్ లైన్ టెక్నీషియన్ ఉద్యోగాలు, ఖతర్ (దోహా)లో నర్సింగ్ ఉద్యోగాలు, గ్రీస్ దేశంలో హాస్పిటాలిటీ, హౌస్ కీపింగ్, వెయిటర్లు, బార్‌టెండర్లు, వంట మనుషులు, హోటల్ రిసెప్షనిస్టులు, స్పా థెరపిస్టులు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, లైఫ్ గార్డులు, గార్డెనర్లు, బెల్‌బాయ్స్, ఫిషర్‌మెన్ వంటి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఈ ఉద్యోగాలకు అభ్యర్థుల వయసు 21 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని, ఇంగ్లీష్ భాషపై పరిజ్ఞానం ఉండాలని, 2–3 సంవత్సరాల అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. వసతి, ఆహారం, మెడికల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా కల్పించబడుతాయని తెలిపారు.ఆసక్తి గల అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులు తమ బయోడేటా/సీవీని పంపవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9440048590, 9440049937, 9440051452, 8919047600 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ఎమ్మార్వో బైండోవర్ ఉల్లంగించిన వ్యక్తి కి 50 వేల రూపాయల జరిమానా ఎక్సైజ్ సీఐ రంగస్వామి వెల్లడి




**ఖానాపూర్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** నిర్మల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కడెం మండలంలో ని పెద్దూర్ తాండ గ్రామానికి చెందిన ఇస్లావత్ శ్రీనివాస్ కి బైండోవర్ ఉల్లంగించినందుకు 50 వేల జరిమానా విధించినట్టు నిర్మల్ ఎక్సజ్ సీఐ రంగస్వామి తెలిపినారు.నిర్మల్ ఎక్సజ్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం కడెం మండలంలోని పెద్దూర్ తాండ గ్రామంకి చెందిన ఇస్లావత్ శ్రీనివాస్ గతంలో నాటుసారాయి ద్విచక్ర వాహనం పై రవాణా చేస్తూ ఎక్సజ్ అధికారులకు పట్టు పడ్డాడు అతడి పై కేసు నమోదు చేసి కడెం తహసీల్దార్ ముందు బైండోవర్ చేసామన్నారు అయితే ఇస్లావత్ శ్రీనివాస్ బైండోవర్ ని ఉల్లంగించి మళ్ళీ నల్ల బెల్లం పట్టిక విక్రయస్తూ ఎక్సజ్ అధికారులకు పట్టుబడ దంతో అతడి పై మరల కేసు నమోదు చేసి కడెం తహసీల్దార్ లచ్చిరాం ముందు హాజరు పర్చగా ఇస్లావత్ శ్రీనివాస్ కి 50 వేల రూపాయల జరిమానా విధించారు. నాటుసారాయి తయారు చేసిన, అమ్మిన, రవాణా చేసిన, నాటుసారాయి తయారీ ముడి సరుకులు నల్ల బెల్లం, పట్టిక కలిగి ఉన్న కఠిన చర్యలు తప్పవని నిర్మల్ ఎక్సజ్ సీఐ రంగస్వామి తెలిపినారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఎక్సజ్ ఎస్ ఐ అభిషేకర్, సిబ్బంది వెంకటేష్, హరీష్, నరేందర్, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వార్డు సభలు ప్రారంభం



**మంచిర్యాల, 2,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)లో భాగంగా చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో వార్డు స్థాయి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో మహంకాళి వాడలోని జెండా వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించారు. వార్డు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలు, అవసరాలను అప్లికేషన్ రూపంలో అధికారులకు మరియు 3వ వార్డు కౌన్సిలర్ అంబటి శంకర్‌కు అందజేశారు.తెలంగాణలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామసభలు, వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ మాట్లాడుతూ, వార్డులలో సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గిరిజన రైతులకు ఉచిత పంపుసెట్లు వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను వార్డుల వారీగా చదివి వినిపించారు. లబ్ధిదారుల అనుభవాలను కూడా ప్రజలతో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొనకల్ గ్రామసభలో విద్యుత్ శాఖ ఏఈ పై పిర్యాదు

**జన్నారం,ఏప్రిల్2(ప్రజాజ్యోతి)**మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో అన్ని గ్రామపంచాయితీల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఎక్కువగా తాగు నీటి సమస్యపై ప్రజలు విన్నవించారు. మండల కేంద్రంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయితీలో ట్రాన్స్ కో ఏఈ లచ్చన్న వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు అగ్రహం వ్యక్తం చేశారు. కరెంట్ సమస్యలపై ఎన్ని సార్లు విన్నవించిన నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని పంచాయితీల్లోని పలు కాలనీల్లో స్ట్రీట్ లైట్లు పెడదామంటే ఎల్ సీ ఎందుకు ఇవ్వటం లేదని పంచాయితీ వార్డు సభ్యులు నిలదీశారు. పొనకల్ పంచాయితీ లోని సుందరయ్యనగర్ కాలనీలో సరైన రోడ్లు, డ్రైనేజీలు లేవని ఆ కాలనీకి చెందిన మహిళలు గ్రామ సభలో అధికారుల దృష్టికి తెవడంతో రానున్న రోజుల్లో తప్పకుండా కాలనీలో రోడ్డు సౌకర్యంతో పాటు డ్రైనేజీలు నిర్మిస్తామని గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ హామీ ఇచ్చారు

## కె. ఆర్. కే కాలనీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**అదిలాబాద్ టౌన్,ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి )**తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డ్ నెంబర్ 8 కే.ఆర్.కే కాలనీలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సూపర్ వైజర్ సుమలత హాజరయ్యారు. స్థానిక కౌన్సిలర్ నాగ్ సేన్ మన్కర్ ఆధ్వర్యంలో కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కౌన్సిలర్ కాలనీవాసులతో కలిసి తమ సమస్యలను లిఖిత పూర్వంగా రాసి సూపర్ వైజర్ కు వినతిపత్రం అందించారు. సూపర్వైజర్ సుమలత మాట్లాడుతూ కాలనీ వాసుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ నరేష్ , అంగన్వాడి సూపర్ వైజర్ అనిత కాలని వాసులు పాల్గొన్నారు.

## గుబిడి లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం అదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం గుబిడి లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ స్పెషల్ ఆఫీసర్ సంతోష్ హాజరయ్యారు. స్థానిక సర్పంచ్ మేకల లక్ష్మి మాట్లాడుతూ గుబిడి గ్రామానికీ రోడ్డు సౌకర్యం కల్పించాలని, రోడ్డు లేక గ్రామస్తులు నాన అవస్థలు పడుతూన్నం. అలాగే అభివృద్ధికి నోచుకోలేక పోతున్నాము. భావ్య ప్రపంచానికి దూరంగా ఉన్నాం.కాబట్టి గ్రామానికీ రోడ్డు సౌకర్యం కల్పించాలని మా గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు అందరం కలిసి ఏకగ్రీవ తీర్మానం చేసి స్పెషల్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# ఉత్పత్తికి మూలమైన ఓపెన్ కాస్టులలో ఆశించిన స్థాయిలో ఉత్పత్తి జరగలేదు

యాజమాన్యం శ్రీరాంపూర్ కు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోలేక పోయాము

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్

ఉత్పాదకత పై అధికారులతో సమీక్ష సమావేశం

**మంచిర్యాల, 2,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్పత్తికి మూలమైన ఓపెన్ కాస్టులలో ఆశించిన స్థాయిలో బొగ్గు ఉత్పత్తి జరగలేదని, యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోలేక పోయామని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం నిర్వహించిన ఉత్పాదకతపై అధికారులతో సమీక్ష సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. 2025--2026 ఆర్థిక సంవత్సరం మంగళవారంతో ముగియగా, ఏప్రిల్ 1, 2026 నుంచి 2026--2027 నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో అన్ని గనుల అధికారులతో సమీక్ష సమావేశాను నిర్వహించారు. గత ఆర్థిక సంవత్సరంలో భూగర్భ గనులు మెరుగైన పనితీరు కనబర్చినప్పటికీ, ఉత్పత్తికి కీలకమైన ఉపరితల గనుల్లో ఆశించిన స్థాయిలో ఉత్పత్తి జరగకపోవడంతో లక్ష్య సాధనలో వెనుకబడ్డామన్నారు. ఉపరితల గనుల్లో ఓబీ కాంట్రా క్టుల ఒప్పంద సమస్యల కారణంగా బొగ్గు ఉత్పత్తికి ఆటంకాలు ఏర్పడ్డాయని తెలిపారు. 2026--2027 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం 64 లక్షల 30 వేల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించిందని తెలిపారు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్‌లో త్వరలోనే కొత్త కాంట్రాక్ట్ పనులు ప్రారంభం కానున్నాయని, ఐకే ఓపెన్ కాస్ట్‌లో



టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి మరో రెండు నెలల్లో ఉత్పత్తి ప్రారంభిస్తామని వెల్లడించారు. ఉత్పత్తికి కీలకమైన ఈ రెండు గనుల్లో వీలైనంత త్వరగా ఉత్పత్తి ప్రారంభించి, ఎలాంటి ఆటంకాలు లేకుండా లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ, ఉపరితల గనుల్లో వర్కింగ్ ప్రదేశాల్లో నిరంతరాయ ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన యంత్రాలు, పనిముట్లు, మెటీరియల్ సమకూర్చుకోవాలని మేనేజర్లు ఏజెంట్లకు సూచించారు. సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఈ ఆర్థిక సంవత్సరంలో 100 శాతం లక్ష్యాన్ని సాధించి సింగరేణిలో శ్రీరాంపూర్ ఏరియా సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జీఎం ఎన్. సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ రమణారావు, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిప్ప వెంకటేశ్వర్లు, ఐకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి, ఆర్కే-5 గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, శ్రీరాంపూర్ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, అన్ని గనుల మేనేజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## కోల్ ఇండియా అంతర్-కంపెనీ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా చాటిన శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (ఫారెస్ట్)

అభినందించిన శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్



**మంచిర్యాల, 2 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** కోల్ ఇండియా అనుబంధ సంస్థ అయిన భారత్ కుకింగ్ కోల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (ఫారెస్ట్)ను అభినందించి ఘనంగా సన్మానించారు. మార్చి 25 నుంచి 28వ తేదీ వరకు ధనబాద్ (కోయ్లా నగర్)లోని నెహ్రూ కాంప్లెక్స్ వేదికగా "కోల్ ఇండియా అంతర్-కంపెనీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ (2025--2026) ఘనంగా నిర్వహించారు. ఈ జాతీయ స్థాయి పోటీల్లో సింగరేణి సంస్థ తరపున ప్రాతినిధ్యం వహించిన ఎం.కె. హరినారాయణ పురుషుల వెటరన్ (45 పైబడిన) విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచారు. ఈ విజయాన్ని సాధించి సంస్థకు జాతీయ స్థాయిలో పేరు తీసుకువచ్చిన హరినారాయణను మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అభినందించి, సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్, పతకం (మెడల్) మరియు బహుమతిని అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉన్నత స్థాయి అధికారిక బాధ్యతల్లో ఉంటూనే క్రీడల్లోనూ రాణించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. హరినారాయణ సాధించిన ఈ విజయంపై తోటి అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రమణారావు, ఐకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి, ఆర్కే-5 గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్

**ఆదిలాబాద్ టౌన్, ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం అమలు చే స్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకు నేలా ప్రజల వద్దకే పాలన మా దిరిగా వార్డు, గ్రామ సభలను నిర్వహిస్తుంది. ఇటీవల ప్రారం భమైన 99 రోజుల ప్రజాపా ల న ప్రత్యేక ప్రగతి ప్రణాళిక కా ర్యక్రమంలో భాగంగా గురు వారం ఆదిలాబాద్ మున్సిప ల్ పరిధిలోని 49 వార్డుల్లో వార్డు సభలను నిర్వహించా రు. ఈ క్రమంలోనే వార్డు నం బర్ 45లో చేపట్టిన వార్డు సభ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ తో పాటు మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష ముఖ్య అతిథిగా హా జరయ్యారు. ముందుగా తె లంగాణ రాష్ట్ర గీతాన్ని ఆల పించారు. అనంతరం మున్సి పల్ చైర్పర్సన్ అనూష సతీష్ వార్డులో చేపట్టే పనులతో పాటు పథకాల గురించి వివ రించారు. ఈసందర్భంగా ప్రజ ల నుంచి పలు సమస్యలతో పాటు పథకాల కోసం దర ఖా స్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్ ఈ శేషరావు, మెప్మా పీడీ సీ వీఎస్ రాజు, మున్సిపల్ క మిషనర్ రాజు, మెప్మా డీఎం సీ శ్రీనివాస్, టీఎంసీ భాగ్యల క్ష్మీ, వార్డు ఆఫీసర్ ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బం డారి సతీష్ తదితరులు పాల్గొ న్నారు. ఈసందర్భంగా ము న్సిపల్ చైర్పర్సన్ బండారి అ నూష సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప లు సంక్షేమ పథకాలు ప్రజల కు తెలియజేస్తూ వాటి ఫలా లను అందించేందుకు ప్రభు త్వం చర్యలు



చేపట్టిందన్నా రు. ఇందులో భాగంగా పట్ట ణంలోని 49 వార్డుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ల క్ష్యంగా ప్రతి వార్డులో వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అమల వుతున్న పథకాలకు తోడుగా త్వరలో జూనియర్ కళాశాల ల్లో సైతం మధ్యాహ్న భోజనం తో పాటు అల్పాహారం అందిం చడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో 430 కళాశా ల ల్లో 2 లక్షల మంది విద్యార్థు లకు ప్రయోజనం చేకూరనుం దని తెలిపారు. అదే విధంగా పేద కుటుంబానికి చెందిన యజమాని ఆకాల మరణం పొందితే ఈ కుటుంబానికి ఆ ర్థిక భరోసా కల్పించేందుకు ఐ దు లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని జూన్ 2 నుంచి అ మలు చేస్తామన్నారు.

## స్వాంగి గ్రామపంచాయతి లో ప్రజా పాలన ప్రారంభం

**కెరమెరి ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం స్వాంగి గ్రామపంచాయతీ



కార్యాలయంలో సర్పంచ్ కార్పెత విమలబాయి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం ప్రభుత్వం అందించిన వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. పథకాలు పొందుతున్న లబ్ధిదారుల అభిప్రాయాల ను తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. పారిశుద్ధ్యం, త్రాగునీటి, వీధి దీపాలు, మౌలిక వసతుల మెరుగుదల గురించి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికై దృష్టి సారిస్తామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ హీరు గ్రామ కార్యదర్శి ఈశ్వర్ విద్యుత్ అధికారులు అంగన్వాడి టీచర్ ఫారెస్ట్ ఆఫీసర్ ఏపిఎం ముక్తశ్వర్ వార్డు సభ్యులు రేణుక కమలాబాయి గణేష్ పోచయ్య రేఖ గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడమే గ్రామ సభల ఉద్దేశం

అబ్దుల్లాపూర్ గ్రామ సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న



**లోకేశ్వరం ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించగలిగినప్పుడే నిజమైన పాలకులమవుతామని అబ్దుల్లాపూర్ గ్రామ సర్పంచ్ దడిగ జయలలిత భోజన్న అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ జయలలిత భోజన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ ప్రభుత్వ పథకాలు పేదల కోసం ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు ఇందిరమ్మ చీరలు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా చేయూత పెన్షన్లు, గృహ జ్యోతి, రైతు భరోసా, సన్న వడ్ల బోనస్, ఉచిత బస్సు ప్రయాణం తదితర కార్యక్రమాలు నిర్వహించడం పేదలకు వరం లాంటిదని ఆమె అభిప్రాయపడ్డారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 428 మంది లబ్ధిదారులకు చేయూత పెన్షన్లు వస్తున్నాయని 195 మంది లబ్ధిదారులకు రైతు భరోసా 329 మంది లబ్ధిదారులకు గృహ జ్యోతి 556 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డ్స్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్నదని ఆమె అన్నారు గ్రామసభ ద్వారా గ్రామ ప్రజలకు సమస్యలు పరిష్కరించే మార్గం ఉంటుందని ఆమె అన్నారు గ్రామ సమస్యలు పరిష్కరించడంలో గ్రామసభ ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు ఉపసర్పంచ్ సాయినాథ్ వార్డ్ నెంబర్ల డ్వాక్రా మహిళలు అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ విద్యుత్ లైన్మెన్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు

# 6 న బాసరకు సీఎం రాక టెంపుల్ కారిడార్ కు శంకుస్థాపన



**ఖానాపూర్ ఏప్2 (ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 6న సోమవారం నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి జ్ఞాన సరస్వతిబాసర దేవాలయానికి రానున్నారని ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. గురువారం ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొజ్జు పటేల్ పాల్గొన్నారు. 2027 సంవత్సరంలో జరగబోయే పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా బాసర నుండి భద్రాచలం వరకు ఏర్పాటు చేయబోయే టెంపుల్ కారిడార్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని బాసర జ్ఞాన సరస్వతి దేవాలయపలు అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపన చేయనున్నారని ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తో పాటు పలు శాఖల ఉన్నత అధికారులు పాల్గొంటారని అన్నారు. ఉత్తరప్రదేశ్లో గత సంవత్సరం జరిగిన కుంభమేళాను తలపించే విధంగా రాబోయే గోదావరి పుష్కరాలను భారీ ఎత్తున జరిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా టెంపుల్ కారిడార్ ను ఏర్పాటు చేస్తే బాసర నుండి భద్రాచలం వరకు టూరిజం స్పాట్ గా మారి ఎంతోమంది యువకులకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. అనంతరం అదిలాబాద్ జిల్లాలోని బోథ్ నియోజకవర్గంలోని బజార్హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి పర్యటిస్తారని అన్నారు. గత ఎన్నికల ముందు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పిప్పిరి నుండి భద్రాచలం వరకు పాదయాత్ర నిర్వహించారని అప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ఉప ముఖ్యమంత్రి ముఖ్యమంత్రిని స్వయంగా తీసుకువస్తున్నారని అన్నారు. ఈనెల 4న పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిర్మల్ లో పర్యటిస్తారని ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లాలోని నూతనంగా ఏర్పాటైన డిసిసి కార్యవర్గ సభ్యులు పిసిసి కార్యవర్గ సభ్యులు హాజరై విజయవంతం చేయగలరని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. ఖానాపూర్ లో కొత్తగా నర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ని కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు.

**ఖానాపూర్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తాం**

ఈనెల 4న ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరగనున్నాయని తాను గతంలో చెప్పిన మాదిరిగానే ఖానాపూర్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని ఎమ్మెల్యే వేడమ బొజ్జు పటేల్ మరొకసారి నొక్కి చెప్పారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా సంఖ్యాబలం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, కౌన్సిలర్లు నిమ్మల రమేష్, ఆత్మ చైర్మన్ తోట సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధోనికేని దయానంద్ నాయకులు జమాల్ ఖురేషి, జంగిల్ శంకర్, గొర్రె గంగాధర్, షబ్బీర్ భాష కదార్ల గంగా నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## చిన్న ఘటనలకు మతరంగు పూస్తే కఠిన చర్యలు

**సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**నిర్మల్, భైంసా ఇంచార్జి ఏ ఎస్పీ సాయి కిరణ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , ఎప్రిల్ 2 ,( ప్రజాజ్యోతి ).** తాగిన మైకం లో వ్యక్తుల మధ్య జరిగే చిన్నపాటి గొడవలు, చిల్లర తగాదాలు, సాధారణ రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనలకు కావాలని కొంత మంది ఆకతాయిలు మత రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి చర్యలు ప్రజల మధ్య అనవసరమైన ఉద్రిక్తతలు, విద్వేషాలను సృష్టించ డానికి ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. అంతేకాకుండా సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేయడం, సంఘటనలను వక్రీకరించి మతపరమైన కోణంలో చూపించడం వంటి చర్యలను కఠినంగా పరిగణిస్తామని నిర్మల్ జిల్లా పోలీస్ హెచ్చరిస్తోంది. ఇటువంటి పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తుంది. ఈ సందర్భంగా నిర్మల్, భైంసా ఇంచార్జి ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా నిజానిజాలను తెలుసుకుని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉత్సాహంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' గ్రామ సభలు

-పాల్గొన్న సర్పంచులు



**నేరడిగొండ, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ఆయా గ్రామ సర్పంచుల అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభల్లో గ్రామస్తులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**సర్పంచుల అధ్యక్షతన సభలు:**

మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

నేరడిగొండ: సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి,

వడూర్: సర్పంచ్ ఆడేపు శ్రీకాంత్,కుమారి: సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, తేజపూర్: సర్పంచ్ సింగారి వసుంధర నవీన్,తర్ణం : సర్పంచ్ అల్లూరి నీరజా శివారెడ్డి, లకంపూర్: సర్పంచ్ సేడమకి సుజాత గంగాధర్ వీరి అధ్యక్షతన జరిగిన ఈ సభల్లో గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రజా సమస్యల పరిష్కారంపై సుదీర్ఘంగా చర్చించారు.

**పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు:**

ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నియమించిన స్పెషల్ ఆఫీసర్లు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తుల నుండి వినతులను స్వీకరించి, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు హామీ ఇచ్చారు. గ్రామాల ప్రగతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా సర్పంచులు కోరారు.

## ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన వారికి అందజేసేందుకే ప్రజాపాల న ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఉందని లక్ష్మణ చాంద గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు ఉన్నారు. గురువారం రోజున గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. గ్రామ సభలో ముఖ్యంగా త్రాగునీటి సమస్య, ఉపాధి హామీ, పెన్షన్, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, రోడ్లు, డ్రైనేజీల గురించి గ్రామ సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నస్రుద్దీన్, తహసిల్దార్ సరిత, కార్యదర్శి సుధాకర్, ఉప సర్పంచ్ లక్కల వర్ష రవి, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహా సామాజిక విప్లవ కారుడు సర్దార్ పాపన్న గౌడ్

**అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్**



**ఆదిలాబాద్ బ్యూరో,ఏప్రిల్ 2, (ప్రజా జ్యోతి)**18 వ శతాబ్దం లోనే నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరా డిన మహా సామాజిక విప్లవ కారుడు సర్దార్ పాపన్న గౌడ్ అని ఆదిలాబాద్ జిల్లా అడిష నల్ కలెక్టర్ రాజేశ్వర్ అన్నా రు. అణగారిన వర్గాల ఆశా జ్యోతి సర్దార్ సర్వాయి పాప న్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం బస్టాండ్ సమీ పంలో అడిషనల్ కలెక్టర్ రాజే శ్వర్, పాపన్న గౌడ్ విగ్రహం, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ పాపన్న గౌడ్ 18వ శతాబ్దంలోనే నిరం కుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహా సామాజిక వి ప్లవకారుడని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడిగా గుర్తు చేశారు.పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికే పరిమితమైన నా యకుడు కాదని, అన్ని వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలి చారని తెలిపారు. ప్రజా సంక్షే మమే పరమావధిగా పాలన సాగించిన ఆయన ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాల కు అనుగుణంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆయ న జయంతి, వర్ధంతి కార్యక్ర మాలను అధికారికంగా నిర్వ హిస్తూ యువతకు ఆయన చరిత్రను పరిచయం చేస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, బీసీ అభివృద్ధి అధికారి దరావత్ సోనియా, జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



**దిలావర్ పూర్ ,ఏప్రిల్ 2 , ప్రజా జ్యోతి** దిలావర్ పూర్ మండ లంలోని ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామంలో భారీ గా అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి న చుట్టూ పక్క గ్రామాల స్వాములు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు 'జై శ్రీరామ్', 'జై హనుమాన్' అంటూ చేసిన నామస్మరణతో దిలావర్ పూర్ గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ కమిటీ సభ్యులు పూజా కార్యక్రమానికి వచ్చి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## దిలావర్ పూర్ , ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి



ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉపసర్పంచ్ నదు కుడ సుఖేష్ ఆధ్వర్యంలో గురువారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అధికారిగా ఎంపీఓ గోవర్ధన్, పంచాయతీ సెక్రటరీ మహేందర్ తో సభను నిర్వహింపజేశారు. ఈ సభలో గ్రామ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు మరియు ప్రజల సమస్యల గుర్తింపుపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ సుఖేష్ మాట్లాడుతూ స్థానిక పాలనలో పారదర్శకత పెంచడానికి గ్రామ ఓటర్లందరి భాగస్వామ్యంతో చేయడం జరుతుంది అన్నారు. ఈ సమావేశంలో గ్రామంలోని తాగునీరు, రోడ్లు, విద్యుత్, పరిశుభ్రత వంటి సమస్యలను గురించి చర్చించారు. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం కోసం వివిధ శాఖల అదికారులతో సమీక్ష నిర్వహహించారు. ఆయా శాఖల అధికాలతో గ్రామస్తులు పలు సమస్యలను తెలియజేశారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను చర్చించి, ప్రణాళికలు రూపొందించడ జరిగింది. పంచాయతీ పనులను మరియు నిధుల వినియోగాన్ని పర్యవేక్షించడం. దిలావర్ పూర్ గ్రామంలో పందులే ప్రధానమైన సమస్యగా మారాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పందుల వల్ల పారుశుద్ధ్యం దెబ్బతింటుందని, గ్రామస్తులకు అనేక రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని, రోడ్డుపై వాహనదారులకు పందులు అడ్డుగా రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరలో పందులను తరలించాలని వేడుకున్నారు. అందుకు స్పందించిన అధికారులు పై అధికారులతో సమీక్షలో నిర్వహించి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అనవసర పోస్టులు పెడితే చట్టరీత్యా శిక్ష

**చిన్నసంఘటనలకు మతరంగు పూస్తే కఠిన చర్యలు**

**నిర్మల్, భైంసా ఇంచార్జి ఏ ఎస్పీ సాయి కిరణ్ వెల్లడి**



**ఖానాపూర్ ఏప్రిల్ 2( ప్రజా జ్యోతి )** వ్యక్తిగతంగా పాత కక్షలతో పాటు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన మత పరమైన రంగుపూసిన పోలీస్ చట్టరీత్య చర్యలు తప్పవని కఠినంగా శిక్షించడం జరుగుతుందని నిర్మల్ బైంసా ఇన్చార్జి ఎ ఎస్పి సాయి కిరణ్ అన్నారు తాగిన మైకం లో వ్యక్తుల మధ్య జరిగే చిన్నపాటి గొడవలు, చిల్లర తగాదాలు, సాధారణ రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనలకు కావాలని కొంత మంది ఆకతాయిలు మత రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారని దృష్టికి వచ్చిందని ఇటువంటి చర్యలు ప్రజల మధ్య అనవసరమైన ఉద్రిక్తతలు, విద్వేషాలను సృష్టించ డానికి ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎ ఎస్పీ సాయికిరణ్ హెచ్చరించారు అంతేకాకుండా సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేయడం, సంఘటనలను వక్రీకరించి మతపరమైన కోణంలో చూపించడం వంటి చర్యలను కఠినంగా పరిగణిస్తామని నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ తీవ్రంగాపర్గనిస్తోందని ఇటువంటి పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు

**అపోహలు నమ్మరాదు ఏఎస్పీ సాయికిరణ్**

ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా నిజానిజాలను తెలుసుకుని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల విషయం గోప్యంగా ఉంచుతామని సమాజంలో శాంతిభద్రతలు కాపాడాల్సిన బాధ్యత ప్రజలపై కూడా ఉందని సాయి కిరణ్ కోరారు.

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక విజయవంతం



**సారంగాపూర్, ఏప్రిల్ 02,ప్రజా జ్యోతి** మండలంలో గురువారం ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చలు జరిగాయి.పంచాయతీలో గురువారం ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, ప్రజలకు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా చేరవేయడం వంటి అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించారు. గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ నాయకులు ఈ కార్యక్రమా నికి పాల్గొన్నారు. అందరి సహకారంతోనే ఈ 99 రోజుల ప్రణాళిక అనుకున్న లక్ష్యాలను చేరుకుందని నిర్వాహకులు తెలిపారు.

# వైభవంగా హనుమత్ విజయోత్సవ వేడుకలు

**ఆంజనేయ నామస్మరణతో మారుమోగిన పట్టణ వీధులు**

**ప్రతి ఆలయంలో అన్నప్రసాద వితరణలు ,ఆనందించిన భక్తులు**

**ఆంజనేయస్వామిని ఆరాధించిన వారికి సకల పాపాలు తొలగిపోతాయి**

**అర్చకులు పట్వారి గోపాలకృష్ణ రావు జ్యోషి**







**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 2 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని పలు వాడలలో హనుమాన్ దేవాలయాలలో హనుమాన్ విజయోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రధాన కాలనీలైన ప్రియదర్శిని నగర్ ,ఇంద్రానగర్, ఆదర్శనగర్ శాస్త్రి నగర్, చింతకుంట వాడ, బోయవాడ బాలాజీ వాడ తో సహా పలు కాలనీలలో హనుమాన్ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయా త్పూర్వమే భక్తులు హనుమాన్ దర్శనానికై బారులు తీరారు. బోయవాడ దక్షిణముఖి హనుమాన్ దేవాలయం ప్రధాన రహదారిపై ఉండడంవల్ల భక్తుల తాకిడికి వాహనాల రాకపోకలను దారి మళ్లించి నడిపారు. ఈ దేవాలయంలో సాయంత్రం వరకు భక్తులు అధికంగా స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే ప్రియదర్శిని నగర్ కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో ఉదయం ఐదు గంటల నుండి భక్తులు ఆంజనేయస్వామిని దర్శించుకుని స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు ప్రియదర్శిని నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయంలోని ఆలయ అర్చకులు మరియు నిర్మల్ మండలం ధూపధీప నైవేద్యం ( డిడీఎన్) అద్యక్షుడు పట్వారి గోపాలకృష్ణారావు జోషి ప్రతి ఒక్కరికి అర్చనలు చేసి తీర్ధప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగంలో ప్రతి గ్రామంలో ఆంజనేయ దేవాలయం ఉంటుందని , ఈరోజు ఆంజనేయస్వామిని ఆరాధించిన వారికి సకల పాపాలు తొలగిపోతాయని తెలిపారు. ఈరోజు స్వామిని విశేషంగా తమలపాకులతో అర్చించినచో ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని ఆయన తెలిపారు. శ్రీ రామచంద్ర స్వామి వారికి అత్యంత దాసాను దాసుడైన ఆంజనేయుడు సకల పాపాలను నివారింపజేసే శక్తి కలిగిన వాడని కావున ఈ ఆంజనేయ స్వామిని హనుమాన్ చాలీసా తో పారాయణం చేసి పూజించిన వారికి ఎలాంటి దుష్టశక్తులు దగ్గరికి రావని గోపాలకృష్ణారావు తెలియజేశారు.

# ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసు కోవాలి







**సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి**

**సిరికొండ, ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)** ఎంత ఆర్థిక సంక్షోభం ఉన్న ప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి న హామీలకు కట్టుబడి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఈ పథకాలను పేద ప్రజలు సద్వినియో గం చేసుకోవాలని సిరికొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వ హిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా సిరికొండ గ్రామ పంచాయతీలో కూడా గ్రామ సభఘ నంగా నిర్వహించారు. సిరికొండ గ్రామ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామ సభలో సిరికొండ మండల ప్రత్యేక అధికారి డిఎల్ పిఓ ఫణిందర్ , ఎమ్మా ర్వో తుకారం, అగ్రికల్చర్ ఏఈఓ శ్రద్ధ రాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుమలత, సిరి కొండ మండల కరెంటు ఏఈ విష్ణు, ఉప సర్పంచ్ తోకల రాజు, గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ సభలో భాగంగా ప్రభుత్వం అ మలు చేస్తున్న సంక్షేమ పథ కాలు, అభివృద్ధి కార్యక్రమాల పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామ సమస్యలు, అభివృద్ధి అవసరాలపై ప్ర జల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఇంకా రాబోయే రోజులలో ప్రభుత్వ పథకాలు ఎన్నో నిరుపేదలకు అందేట ట్లుగా చేయడంలో కృషి చేస్తా మని అన్నారు.

# జాతీయ రహదారి కి 4 లైన్ నిర్మాణం చేపట్టండి

**బాసర వంతెన కు రక్షణ కంచె ఏర్పాటు చేయండి**

**బాసర నుండి మాహూర్ జాతీ య రహదారి అనుసంధాన ప నులు ప్రారంభించండి**

**ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గ డ్కరి ని కలిసిన ముధోల్ ఎ మ్మెల్యే పవార్ రామారావ్ పటేల్**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** బాసర నుండి బిద్రేల్లి వరకు, దేగాం నుండి భైంసా వరకు జాతీయ రహదారి కి ఫోర్ (4) లైన్ రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని కేంద్ర రోడ్డు, రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి కి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ విన్నవించారు. ఎంపి నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ తో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. బాసర నుండి భైంసా వరకు రహదారి పై ప్రమాద స్థలాలను గుర్తించి, ప్రమాదా లు జరుగకుండా 4 లైన్ ఏర్పా టు చేయాలని కోరారు. అదే విధంగా బాసర గోదావరి నది ఉన్న బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరుగకుండా రక్షణ కంచె లను ఏర్పాటు చేయాలన్నారు. బాసర నుండి మహోర్ కు జాతీయ రహదారి అనుసంధాన విషయమై కేంద్ర మంత్రిని కోరగా, రహదారి సంబందించిన ఫైల్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వద్ద ఉందని త్వరలో నిధులు మంజూరు అవుతా యని కేంద్ర మంత్రి చెప్పినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మరిన్ని రోడ్లకు నిధులు అడగడం జరిగిందని కేంద్ర మంత్రి హామీ ఇ చ్చారని తెలిపారు.

# 4వార్డ్ కౌన్సిలర్ ను కిడ్నాప్ చేశారంటూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేసు నమోదు



**ఖానాపూర్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ పురపాలక సంఘ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నికలు రెండుసార్లు వాయిదా పడి ఈనెల 4న జరపనున్నట్లు మున్సిపల్ అధికారులు ప్రకటించారు ఈ నేపథ్యంలో ఇప్పటివరకు క్యాంపులో ఉన్న వివిధ పార్టీల కౌన్సిలర్లు లో బి ఆర్ఎస్ పార్టీకి చెందిన నాల్గవ వార్డ్ కౌన్సిలర్ మేసు లక్ష్మి కిడ్నాప్ చేశారంటూ ఖానాపూర్ మండల బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ అజయ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు తక్షణ చర్యలు తీసుకొని కౌన్సిలర్లు తమకు అప్పగించాలని అన్నారు నాలుగున జరగనున్న చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలకు బి ఆర్ఎస్ పార్టీ తరఫున కార్యకర్తలు మోహరింపజేసి ఢీకొంటామని అన్నారు దీంతో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక కు ఉత్కంఠ కు తెరలేపింది ఈ కార్యక్రమంలో పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు గౌరీకర్ రాజు రామ్ నాయక్ శ్రవణ్ కుమార్ సక్కారం శ్రీనివాస్ కారింగుల సుమన్ తోట సుమిత్ తో పాటు పలువురు కార్యకర్తలు మైనార్టీ నాయకులు అన్నారు

# నిర్మల్ ఎస్ఎస్సి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఆర్జేడీ

- సత్యనారాయణ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 2 ,( ప్రజాజ్యోతి ).**పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జేడీ) సత్యనారాయణ గురువారం నిర్మల్ పట్టణ కేంద్రంలోని సెయింట్ థామస్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్సి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాన్ని సందర్శించారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) భోజన్న ఉన్నారు.ఈ సందర్భంలో భాగంగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మరియు గణితం వంటి విషయాల సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియను ఆర్జేడీ సత్యనారాయణ సమీక్షించారు. మూల్యాంకనంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులు, సూపరింటెండెంట్ సిబ్బందితో మాట్లాడి, విద్యా మండలి మార్గదర్శకాల ప్రకారం పనులు జరుగుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించారు. ఆర్జేడీ సత్యనారాయణ స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలోని అన్ని విభాగాలను పరిశీలించిన తర్వాత కేంద్రం సమర్థవంతంగా పనిచేస్తోందని ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, పారదర్శకత, ఖచ్చితత్వం మరియు క్రమశిక్షణ పాటిస్తున్న సిబ్బందిని అభినందించారు. డీఈఓ భోజన్న మూల్యాంకన ప్రక్రియ సజావుగా



నిర్వహించడానికి తీసుకున్న ఏర్పాట్లను వివరించి, ఉపాధ్యాయుల సహకారాన్ని ఆర్జేడీకి తెలియచేశారు.విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే ఈ మూల్యాంకనలో నిష్పాక్షికత, తప్పులులేని విధానం అత్యంత ముఖ్యమని ఆర్జేడీ పేర్కొంటూ, ప్రతి మూల్యాంకన అధికారి అత్యంత జాగ్రత్తగా, నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భన అనంతరం మూల్యాంకన పనులు నాణ్యతకు భంగం కలగకుండా, నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

# గ్రామ సభకు వివిధ శాఖల అధికారుల గైర్హాజరుపై తీవ్ర స్థాయిలో నిలదీసిన ప్రజలు

### ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్ మద్దతుగా వార్డు సభ్యుల వాకౌట్ :

### 2 నెలల నుండి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని:----

### ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని:

### ఆగ్రహంతో గ్రామ సభలో నిలదీసిన జై భీమ్ నగర్ ప్రజలు:

### కోరం లేక సిర్పూర్(టి) గ్రామసభ అర్ధాంతరంగా ముగింపు:

**ఏప్రిల్ 2, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ నిర్వహించిన గ్రామసభలో వివిధ శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో తీవ్రస్థాయిలో నిలదీసిన గ్రామ ప్రజలు,ప్రజా ప్రతి నిధులు ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్ మద్దతుగా వార్డ్ సభ్యుల గ్రామసభ వాకౌట్ కోరం లేక అర్ధాంతరంగా ముగిసిన గ్రామసభ గ్రామ సభకు హాజరైన మండల కేంద్రం లోని జై భీమ్ నగర్ కు చెందిన మహిళలతో పాటు మండల కేంద్రానికి చెందిన తులసిరాం, దామర పెల్లి వెంకటేష్, ప్రజా సంబంధిత శాఖల అధికారులు గై హాజరు కావడంపై అట్టి శాఖ ప్రజా సమస్యలపై ఎవరు పట్టించుకుంటారని, ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్ తో పాటు వార్డు సభ్యులు అధికారులపై మండిపడ్డారు.సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు లేకుండా గ్రామసభ నిర్వహించ డాన్ని తీవ్రంగా తప్పుబడుతూ సిర్పూర్(టి) ఉపసర్పంచ్ దుర్గం ప్రశాంత్ సభను అడ్డుకున్నారు. అధికారుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడంతో గురువారం స్థానిక గ్రామపంచాయతీ లో నిర్వహించిన గ్రామ సభ రసాభాసగా మారి, అర్ధాంతరంగా ముగిసింది.గ్రామ సర్పంచ్ నాగమణి, ప్రత్యేకాధికారి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ ప్రారంభమైంది. అయితే, ఏ ఒక్క అధికారికీ సభకు రాకుండానే.. పంచాయతీ కార్యదర్శి తిరుపతి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివేందుకు సిద్ధమయ్యారు. వెంటనే ఉపసర్పంచ్ ప్రశాంత్ కలుగజేసుకుని ఆయన్ని అడ్డుకున్నారు. “మిషన్ భగీరథ నీళ్లు సరిగ్గా రావడం లేదు, అర్హులకు పింఛన్లు అందడం లేదు, చిన్న పనుల



కోసం వికలాంగులను ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారు. ఇన్ని సమస్యలు పెట్టుకుని.. సంబంధిత అధికారులే లేకుండా సభ పెడితే మా గోడు ఎవరికి చెప్పుకోవాలి?” అంటూ ఆయన తీవ్రస్థాయిలో నిలదీశారు.అన్ని శాఖల అధికారులు వస్తేనే సభ.. నిర్వహించా లని ఉపసర్పంచ్ నిలదీయడంతో సభలో ఉన్న ప్రజలు కూడా ఆయనకు వంతపాడారు. సుమారు గంట తర్వాత ఎంపీఓ వినోద్ కుమార్, విద్యుత్ శాఖ అధికారులు అక్కడికి చేరుకున్నారు. అయినప్పటికీ ప్రశాంత్ వెనక్కి తగ్గలేదు. అన్ని శాఖల అధికారులు సభకు వస్తేనే సమస్యలకు తగిన పరిష్కారం దొరుకుతుందని, అప్పటివరకు సమావేశం నిర్వహించే ప్రసక్తే లేదని ఆయన పట్టుబట్టారు. ఉపసర్పంచ్ వాదనకు మద్దతుగా వార్డు సభ్యులు సైతం సభను బహిష్కరించి వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోయారు. వారితో పాటే ప్రజలు కూడా వెళ్లిపోయారు. ఉపసర్పంచ్ ప్రశాంత్ మాత్రం చివరి వరకు సభలోనే ఉండి సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. సర్పంచ్ నాగమణి, ఎంపీఓ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోవడంతో.. సభకు కోరం లేక సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించారు.

## ఆదిలాబాద్ ఆర్టీసీ ఆర్ ఎం గా విజయ బాను బాధ్యతల స్వీకరణ



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాదు జిల్లా ఆర్టీసీ ఆర్ ఎం గా విజయ బాను బాధ్య తలు స్వీక రించారు. ఆర్ఎం డి, విజయ భాను నూతనంగా బాధ్యతలు చేపట్టిన సంద ర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషాను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## 1.06 కోట్ల తో కొట్ల బి గ్రామంలో పలు అభివృద్ధి శంకుస్థాపన



సారంగాపూర్, ఏప్రిల్ 02,ప్రజా జ్యోతి కొట్ల (బి) గ్రామంలో రూ. 1కోటి 6లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్,బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు నరేష్, గ్రామ ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు భూమా రెడ్డి, సత్యపాల్ రెడ్డి, రాజు రెడ్డి, దయాకర్ రెడ్డి, తో పాటు మండల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**పోటెత్తిన భక్తులతో ఆలయాలు**

**పలు ఆలయాల్లో అన్నదానం యజ్ఞ హోమాలు**



**ఖానాపూర్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** హనుమాన్ జయంతి సంద ర్భంగా ఖానాపూర్ మండలంలోని పలు ఆలయాలు ఉత్సవాలు ఘనంగా గురువారం జరిగాయి ఈ సందర్భంగా మండలంలోని సత్తెనపల్లి పాత ఎల్లాపూర్ మస్కాపూర్ రంగ పేటలతో పాటు పట్టణంలో గల పురాతన శ్రీరామ్ నగర్ శాంతినగర్ వడ్డేవాడ పద్మావతి నగర్ గాంధీనగర్, జంగల్ హనుమాన్ సంకట విమోచన పంచముఖ హనుమాన్ దేవాలయా ల్లో పండితులు ప్రత్యేకత హోమాలు హనుమాన్ చాలీసా పఠనం చేసి జైశ్రీరామ్ నినాదాలతో భక్తులు పోటెత్తారు ఈ సందర్భంగా పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు హనుమాన్ భక్తులతో పాటు పలువురు భక్తులు ఊరేగింపులు తీసి హనుమాన్ జయంతి సందర్భంగా భక్తిని చాటుతున్నారు

# మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**జిల్లా కలెక్టర్ కు మహనీయుల చిత్ర పటాన్ని అందజేసిన దళిత సంఘాల నాయకులు**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)** మహనీయుల ఉత్సవాలను యువకులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షాపి లుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ స మావేశ మందిరంలో దళిత సంఘాల సమితి ప్ర తినిధుల తో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడు తూ ఈనెల 5 తేదీన బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 14 న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సన్నా హక నిర్వహణ కార్యక్రమంలో ప్రతినిధులు పలు సూచనలు అందించిన క్రమంలో దళిత సంఘాలు ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కి మహనీయుల చిత్ర పటాలను అందజేశారు. ఈ కార్యక్రమం అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, ఆదిలాబాద్ మొదటి మహిళ బండారి అనూష సతీష్, సాంఘిక సంక్షేమ అభి వృద్ధి అధికారి సునీత, ఈ.డి. మనోహర్, దళిత సంఘాల ప్ర తినిధులు రత్న జాడే ప్రజ్ఞ కు మార్, మల్యాల మనోజ్ కుమార్, నక్క రాందాస్, వాగ్మారె భీంరావ్, దుర్గం శేఖర్, చందన రాజన్న, అగ్గిమళ్ళ గణే ష్, బాల శంకర్ కృష్ణ, అల్లూరి భూమన్న, ఆయిండ్ల శశికాంత్, దాన్డిగే సందీప్, కొప్పుల రమేష్, ఆరెల్లి మల్లేష్, నిమ్మల ప్రశాంత్, దర్శనాల నగేష్, మేకల మల్లన్న, కాంబ్లే బాలా జీ, బిక్కిగంగాధర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి



**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)**హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం రోజున హనుమాన్ ఆలయాలు భక్తుల తో కిటకిట లాడాయి. మండల కేంద్రంలో వాగు గడ్డ హనుమాన్ ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలను నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా గ్రామాలలో హనుమాన్ భక్తుల తో పాటు గ్రామస్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మునిపల్లి గ్రామంలో మహిళలు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం చేపట్టారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యుల కు లక్ష రూపాయల చెక్కు అందజేత గత జనవరి 5న గుండెపోటు తో మరణించిన కానిస్టేబుల్ రాథోడ్ విలాస్**

**ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ లో విధులు**

**కార్పస్ ఫండ్ లో లక్ష రూపా యల చెక్కు భార్య జ్యోతి కి అందజేత**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** బాధిత కుటుంబానికి ఎల్ల వే ళలా అందుబాటులో ఉంటా మని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈ సంవత్సరం జనవరి 5న ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్నటువంటి 2012 బ్యాచ్ కానిస్టేబుల్ రాథోడ్ విలాస్(35) గుండెపోటు రావడంతో పరమపదించడం జరిగింది. స్వర్గస్తులైన కానిస్టేబుల్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆర్థిక సహాయంలో భాగంగా గురువారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు రాథోడ్ విలాస్ కుటుంబ సభ్యులైన భార్య జ్యోతి, అన్నయ్య కైలాష్లకు జిల్లా పోలీసులు ముఖ్య కార్యాలయం నుండి కార్పస్ ఫండ్ కింద వచ్చిన లక్ష రూపాయల చెక్కును అందజేశారు. కానిస్టే బుల్ మరణం పోలీసు వ్యవ స్థకు తీరని లోటుని, బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు వ్యవస్థ అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా రావలసిన ప్రతి ఒక్క లబ్ధి త్వరగా చేకూర్చేలా సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సులోచన, సీసీ కొండ రాజు, పోలీస్ అసోసియేషన్ అధ్య క్షుడు పెంచాల వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## ఆర్మీ జవాన్ కు ఘనంగా సన్మానం



**బోథ్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని కౌఠ బి గ్రామానికి చెందిన ఓరుగంటి సురేష్ అనే ఆర్మీ జవాన్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. 17 సంవత్సరాల పాటు దేశ సేవ చేసి రిటైర్మెంట్ అయిన సందర్భంగా గ్రామ పెద్దలు యువత ఉద్యోగస్థులు ఆర్మీ యువత పంచాయతీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు తెలుపుతూ ఓరుగంటి సురేష్ జమ్మూ కాశ్మీర్ బెంగుళూరు సిక్కిం యుఅన్ కాంగోలలో సేవలు అందించారని పేర్కొన్నారు. అనంతరం జవాన్ మాట్లాడుతూ దేశ సేవ చేయడం నాకు గోప్ప వరంగా భావిస్తున్నానని దేశ సేవలో విధి నిర్వహణలోనే కాదు ఎల్లప్పుడూ కృషి చేస్తానని, పుట్టిన ఊరి కోసం సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ముఖ్యంగా తాను గ్రామానికి ఋణపడి ఉంటానని మన గ్రామంలో యువత అధిక సంఖ్యలో దేశ సేవ కు సన్నాద్ధం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ దీక్ష పరుల శోభయాత్ర



**నేరడిగొండ, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ దీక్షాపరుల ఆధ్యాత్మిక సందడి నెలకొంది. కుమారి గ్రామంలో గురువారం హనుమాన్ భక్తులు శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు గత 45 రోజులుగా కఠినమైన నియమ నిష్ఠలతో హనుమాన్ దీక్షను కొనసాగిస్తున్నారు. ప్రతిరోజూ తెల్లవారుజామున 3 గంటలకే మేల్కొనడం, హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం, రోజుకు ఒకే పూట భోజనం చేస్తూ భక్తి మార్గంలో సాగుతున్నామని భక్తులు తెలిపారు. హనుమాన్ దీక్ష వల్ల మనశ్శాంతితో పాటు మంచి జ్ఞానం చేకూరుతుందని భక్తులు తమ ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుమారి గ్రామంలో నిర్వహించిన శోభాయాత్ర భక్తులను, గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామ వీధుల గుండా సాగిన ఈ యాత్రలో భక్తులు 'జై హనుమాన్', 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలు, భజనలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గురుస్వామి పెంట వెంకటరమణతో పాటు భక్తులు తిప్పని సుధీర్, జె. సాగర్, రుతిక్, వెంకటేష్, సాయి గణేష్, చరణ్, చిన్న, నవనీత్ తదితర స్వాములు పాల్గొన్నారు.

## హనుమాన్ విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న చైర్మన్, వైస్ చైర్మన్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 2 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ పట్టణంలోని బుధవార్ పేట్ 4 నెంబర్ హనుమాన్ ఆలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి లను మరియు కౌన్సిలర్ నాందేడపు అన్నపూర్ణ చిన్ను లను శాలువతో సత్కరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

## డిల్లీ లో ఆదిలాబాద్ జిల్లాలో బిజెపి పటిష్టత, కేంద్ర ప్రభు త్వం అభివృద్ధి పథకాలు పై చర్చించిన నేతలు



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ పటిష్టత, కేం ద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు నేతలు ప్రత్యేక సమావేశమై చర్చించారు. ఆదిలాబాద్పా ర్లమెంట్ స భ్యులు గోడం నగే ష్ ఢిల్లీలో కేంద్ర మంత్రి జీ. కిష న్ రెడ్డి ఇంట్లో మాజి గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల శంకర్, రాష్ట్ర బిజెపి పార్టీ ఆదికార ప్రతినిది ముస్తాపురే అశో క్, రాష్ట్ర బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావ్, రిటైర్డ్.అధికారి భూమ య్య కలిసి ప్రత్యేక స మావేశ మైజిల్లాలోని పార్టీ బలోపే తంపై , కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలుపై చర్చించినట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి బాసర పర్యటనను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 2 ,( ప్రజాజ్యోతి ).** ఈ నెల 6 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బాసర పర్యటన నేపథ్యంలో, ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం రాత్రి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులంతా సంబంధిత ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సీఎం బాసర చేరుకున్న నుంచి, ఆలయానికి చేరుకొని, పూజలు నిర్వహించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, తిరిగి వెళ్లేవరకు వివిధ శాఖల అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. హెలిప్యాడ్, ఆలయం లోపల, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేయాలన్నారు. ఆలయాన్ని పూలతో అందంగా ముస్తాబు చేయాలని వివరించారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు, సంబంధిత ఉద్యోగులు, సిబ్బందికి, వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై అంతర్గత శాఖాపరమైన ఆదేశాలు తక్షణమే జారీచేయాలని తెలిపారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ, ముఖ్యమంత్రి బాసర పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎఎస్పీ ఉపేంద్రా రెడ్డి, ఆర్డీఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, బాసర ఆలయ ఈవో విజయరామారావు, డిపిఓ శ్రీనివాస్, అగ్నిమాపక అధికారి ప్రభాకర్, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మన ఇసుక వాహనం' (ఎంవి ఐ) పోర్టల్ ద్వారానే ఇసుక విక్రయాలు








**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** మన ఇసుక వాహనం' (ఎం వి ఐ) పోర్టల్ ద్వారానే ఇసుక విక్రయాలు జరపాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన అధ్య క్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదే శాల మేరకు జిల్లాలో ఇసుక పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకం చేసేందుకు జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో అమలులో ఉన్న మా న్యువల్ కూపన్ల విధానాన్ని పూర్తిగా రద్దు చేస్తూ, ఇకపై 'మన ఇసుక వాహనం' (ఎంవి ఐ) పోర్టల్ ద్వారానే ఆన్‌లైన్ పద్ధతిలో ఇసుక విక్రయాలు జరపాలని కమిటీ నిర్ణయిం చడం జరిగిందని తెలిపారు. సాధారణ ప్రభుత్వ, ప్రైవేట్ నిర్మాణ పనుల కోసం ప్రతి ట్రాక్టర్ ఇసుక ధరను రూ.400 గా కమిటీ నిర్ణయించడం జరిగిందని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతో, వారికి అవసరమైన ఇసుకను రూ. 15/- (నామమాత్రపు ధర) రాయితీ ధరకే అందించాలని ఆదేశించారు. జిల్లాలోని నిర్దేశిత క్వారీలు, చెరువుల నుండి ఇసుకను పొందేందుకు ఏప్రిల్ 1, 2026 నుం డే ఈ ధరలను అమలు పరచ డం జరిగిందని తెలిపారు. వి నియోగదారులు తమకు కావలసిన ఇసుకను ్ష్రవఅజ.ఎష్ర ప్ర.వ్రశీజ.అఅ వెబ్ సైట్ ద్వారా లేదా ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న 'ఎంఐవి మొబైల్ ఆ ఫ్' ద్వారా సులభంగా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. మా న్యువల్ కూపన్లు చెల్లవని, కేవలం ఆన్‌లైన్ రశీదులు ఉన్న వాహనాలనే ఇసుక తరలింపునకు అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ పారదర్శక విధానాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, మైనింగ్ ఏడి రవీందర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వి ని యోగం చేసుకోవాలి

**సర్పంచ్ కాళ్లె ప్రవీణ**



**ఇచ్చోడ, ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుబార్ పేట్ సర్పంచ్ కాళ్లె ప్రవీణ అన్నారు. గురు వారం ఇచ్చోడ మండలంలోని దుబార్ పేట్ గ్రామం లో సర్పంచ్ కాళ్లె ప్రవీణ అధ్య క్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో సర్పంచ్ కాళ్లే ప్రవీణ,ఉపసర్పంచ్ సిడామ్ ఆనంద్‌రావు, పంచాయతీ కార్యదర్శి పరమేశ్వర్, ఎంపీఓ అతుల్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కా రానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**బోథ్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో గురువారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వామి భక్తులు గ్రామంలోని వీధుల గుండా ఆంజనేయస్వామి పల్లకి ఊరేగింపు నిర్వహించారు. ఈ క్రమంలో భక్తులు భజరంగి ని భక్తిగా భజన కీర్తనలతో స్తోత్రిస్తూ హనుమంతుని పై తమ భక్తిని చాటుకున్నారు. ముఖ్యంగా హనుమా ఆలయం భక్తి సంద్రంగా మారడమే కాకుండా ఆయన నామంతో మారు మోగిపోయింది. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశాల సదాశివ్, ఎర్రన్న, రాజేశ్వర్, నారాయణ, సంతోష్ రాజు గణేష్ శివ, విష్ణు మహేందర్, ముస్కు రాజేశ్వర్ రెడ్డి, జగన్ రెడ్డి ప్రకాష్ రెడ్డి అజయ్ రెడ్డి, భూమా రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాత ఎల్లాపూర్ లో గ్రామసభ



**ఖానాపూర్ ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి )** ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామంలో గ్రామ సభ కార్యక్రమం గురువారం సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారులతో పాటు కార్యదర్శి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ వైద్య సేవకులు ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలనికోరారు కొత్త రేషన్ కార్డులు జీరో విద్యుత్ బిల్లు లాంటి దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు

# పారాక్వాట్ గడ్డి మందు నిషేధం

**జన్నారం,ఏప్రిల్2(ప్రజాజ్యోతి)** పారాక్వాట్ గడ్డి మందును ప్రభుత్వం నిషేధించిందని మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరమైన పారాక్వాట్ గడ్డి మందు ను ప్రభుత్వం 60 రోజుల పాటు నిషేధించిందని,దీనికి అనుగుణంగా మండలంలోని స్టాక్ అవైలబుల్ ఉన్న 12 పురుగుమందుల దుకాణాలలో 402 లీటర్ల గడ్డి మందు స్టాప్ సేల్ చేయడం జరిగిందని అన్నారు.క్రయ విక్రయాలు నిలిపివేసిన ప్రమాదకర మైన ఈ గడ్డి మందును రైతులు వాడొద్దని తెలిపారు.ప్రభుత్వం నిషేదించిన ఇట్టి గడ్డి మందును ఎరువుల దుకాణాల యజమానులు అమ్మినచో చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బంగారు ఆభరణాల దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్




**మంచిర్యాల,2, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలో జరిగిన బంగారు ఆభరణాల దొంగతనం కేసులో ఒక నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి బంగారం, వాహనం, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకు న్నారు.పోలీసుల వివరాల ప్రకారం, మార్చి 13, 2026న జ్యోతినగర్‌కు చెందిన ఇంధరపు రాజయ్య (తండ్రి: భూమయ్య) మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మార్చి 10న ఉదయం సుమారు 9.30 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి కూతురు ఇంటికి వేంపల్లి వెళ్లి, తిరిగి గంట తరువాత వచ్చి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి, బెడ్‌రూమ్‌లోని బీరువా తాళం పగులగొట్టి 18 వేల నగదు, సుమారు 8 తులాలు పావు బంగారం, 29 తులాల వెండి దొంగిలించి పారిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో ఏప్రిల్ 1, 2026న కలవేన వసంత్ (21) అనే నిందితుడు తన వాటాగా వచ్చిన బంగారు పుస్తెలతాడును అమ్మేందుకు మంచిర్యాలలోని బంగారు దుకాణాలకు వెళ్తుండగా, రైల్వే స్టేషన్ సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టు బడ్డాడు. విచారణలో నేరాన్ని ఒప్పుకున్నాడు.అరెస్ట్ చేసిన నిందితుడు కలవేన వసంత్ వయస్సు 21 సంవత్సరాలు, వృత్తి కార్ డెకర్, నివాసం సాయిరాం నగర్, ఏసీసీ, మంచిర్యాలగా గుర్తించారు. ఈ కేసులో అక్షయ్, అభి మరియు అక్షయ్ స్నేహితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుడి వద్ద నుంచి 19.37 గ్రాముల బంగారు పుస్తెలతాడు, యమహా ఆర్15 తెలుపు రంగు మోటార్ సైకిల్ (నంబర్ ఏపీ 15 బీఎల్ 1411), హానర్ కంపెనీ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ విషయాన్ని మంచిర్యాల టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. ప్రమోద్ రావు తెలిపారు.

# గ్రామసభల ఫ్లెక్సీల్లో ఎమ్మెల్సీల ఫోటోలు లేకపోవడం శోచనీయం

జిల్లా బిజెపి అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర గౌడ్



**మంచిర్యాల, 2, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన కార్య క్రమాల గ్రామ సభల్లో భాగంగా నిర్వహించిన గ్రామసభల ఫ్లెక్సీ ల్లో బీజేపీ గ్రాడ్యు యేట్స్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య చిత్రపటాలను ఎక్కడా ప్రదర్శించక పోవడం శోచనీయమని జిల్లా బీజేపీ అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ పేర్కొన్నారు.చట్టసభల్లో ప్రజాప్రతినిధులైన ఈ ఇద్దరు ఎమ్మెల్సీల ఫోటోలు ఫ్లెక్సీల్లో ఎందుకు ఉంచలేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల మెప్పు పొందేందుకు అధికారులు ఉద్దేశపూర్వ కంగా ఇలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలిసి వివరించామని, ఇది ముమ్మాటికీ బీజేపీ ప్రజా ప్రతినిధులను అవమానించడమే అవుతుందని అన్నారు. గురువారం నిర్వహించిన గ్రామసభల్లో ఎక్కడా వారి ఫోటోలు లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలపై బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ డిమాండ్ చేశారు.

# గోండుగూడ లో గ్రామ సమస్య పై గ్రామ సభ




**కెరమెరి ఏప్రిల్ 2ప్రజా జ్యోతి** ప్రజా పాలనప్రణాళిక “99రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ రోజు గోండుగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ఆత్రం అన్నిగా గారు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలని గ్రామ ప్రజలకు వివరించారు గ్రామసభలో ముఖ్యంగాప్రజలకు మహిళలు చిన్నపిల్లలకు మరుగుదొడ్లు ప్రతి ఇంటికి ఉండే విధంగా ప్రజలు ఉపయోగించుకోవాలని అలాగే మరుగుదొడ్లు లేకపోతే బయటికి వెళ్లాల్సి వస్తుంది ఈగలు కూర్చొని మనం తినే ఆహారంలోకి వచ్చి అనారోగ్యంగా ఉండే అవకాశం ఉంది అని ప్రజలకు వివరించారు ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోని మరుగుదొడ్లు కట్టించాలని అన్నారు అనంతరం ప్రభుత్వం అందించిన వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. పథకాలు పొందుతున్న లబ్ధిదారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. పారిశుద్ధ్యం, త్రాగునిటీ, వీధి దీపాలు, మౌలిక వసతుల మెరుగుదల గురించి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికై దృష్టి సారిస్తామమని అన్నారు ఈ కార్యక్రమం లోని ఉప సర్పంచ్ సాగర్ గ్రామ కార్యదర్శి వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆదిలాబాద్ గ్రామీణ రోడ్లకు ఆటవి శాఖ అనుమతులు ఇవ్వండి

పార్లమెంట్ లో ఆదిలాబాద్ ఎంపీ జి నగేష్




**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ పార్లమెంట్ పరిధి లో అనేక గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం లేక ప్రజలు అ నేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, రోడ్లు మంజూరై నిధు లు కూడా మంజూరు అయిన ప్పటికీ అటవీ అనుమతులు లేకపోవడం వల్ల అవి ముందు కు సాగడం లేదని తక్షణమే వాటికి అనుమతులు ఇవ్వా లని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ విజ్ఞప్తి చేశారు. గురు వారం ఆది లా బాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ లోకసభ లో మా ట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లాలో గత కొన్నేళ్లుగా పెం డింగ్ లో ఉన్న ఆటవి శాఖ అనుమతులు వెంటనే ఇవ్వా లని కోరారు. జిల్లాలోని ఆర్ అండ్ బి, పంచాయత్ రాజ్, పిఎం జి ఎస్ వై ద్వారా మం జూరైన రోడ్ల కు కొన్ని జిల్లా పరిధిలో పరిష్కారం కాగా మరికొన్ని రాష్ట్ర పరిధిలో పరిష్కారం అయ్యాయని మరికొన్ని కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించేవి ఉన్నాయని వీటన్నింటికీ అట వీ శాఖ అనుమతులు లేక పెండింగ్ లో ఉన్నాయని, వా టికీ వెంటనే చర్యలు తీసుకో వాలని ఎంపీ కోరారు.

# మీసేవ సేవలకు అంతరాయం నోటీస్ జారీ



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ ఈ.ఎస్.డి. హైదరాబాద్ కార్యాలయ కమీషనర్ సూచన మేరకు మీసేవ సర్వర్ నిర్వహణ, డేటాబేస్ మైగ్రేషన్ పనులు అప్డేట్ చేయుచున్న సందర్భంగా రాష్ట్ర మీసేవలా వాదేవీలు నిలిపి వేయబడు తుంది. ఏప్రిల్ 3 నుండి ఏప్రిల్ 5 వ తేదీ వరకు 03.04.2 026ఏ10:00పిఎం నుంచి 05.04.2026ఏ08:00 ఏ ఎంవరకు మీసేవ సేవలు అందుబాటులో ఉండవని తెలిపారు. ఈ అప్డేట్ ను సిటిజన్స్ అందరు గమనించి సహకరించగలరని కలెక్టరేట్ ఈ. డి. ఎం. రవిబండి తెలిపారు.

# సబ్ కలెక్టర్, ఏజెన్సీ కోర్టు ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**ఉట్నూర్, ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)** ఆదిలా బాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాల యంలో ఏజెన్సీకోర్టు సముదాయాన్ని ఐటిడిఎ పీఓ యువరాజ్ మర్మాట్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా గురువారం ప్రారంభించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోనీ రికార్డు గది, కంప్యూటర్ గది, వివిధ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, న్యాయవాదులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.